Regd No H-634

6 పేజీలు 7 నయాపైసలు

ప్రకటన
ఎడిసన్ పెయింట్స్ & కెమికల్స్ (ప) లిమిటెడ్
(స్పార్టన్ పెయింట్సు ఉత్పత్తిదారులు)
మద్రాసువారి
శ్రీ రాజరాజేశ్వరి ట్రేడింగ్ కార్పొరేషను
బ్లాక్ 6 E/F రాష్ట్రపతిరోడ్డు సికింద్రాబాదు వారిని
హైదరాబాదు, తెలంగాణాలకు డిస్ట్రిబ్యూటర్లుగా
నియమించడమైనది
(Publicity Arts)

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. బ్రహ్మణ్యం Hyderabad

ప్రెసిడెంట్
వెజటబుల్ హెరాయిల్, స్నో టాల్కంపౌడర్
బాలామంబిక
-సావిత్రి...
RATHOD TRADING CO., MADRAS

సంపుటి 4 హైదరాబాద్, శనివారం 1-11-1958 సంచిక 121

నవ్యాంధ్ర నిర్మాణానికి అకుంఠిత దీక్షతో సమైక్య కృషి

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ప్రజలకు శ్రీ సచార్ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 27

ప్రజలు, ప్రభుత్వము కలిసి పని చేస్తేనే దేశం అభివృద్ధి నందుతుందని, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ యీ రోజున ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భం ఇద్దరు ఒక సందేశంలో ఉద్ఘాటించారు.

ఆ సందేశంలో శ్రీ సచార్ యిలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ ద్వితీయ వార్షికోత్సవాన్ని మనం యిప్పుడు జరుపుకుంటున్నాము. రాష్ట్ర మంతటికి యిదే ఆనంద ప్రదమైన రోజు. ఇది సహజంగా మన హృదయాలను ఆనందంతో నింపే మాట నిజం.

'దక్షిణాదికి ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారం వ్యవసాయ రంగంలో అభివృద్ధికర మార్గాలను అనుసరించటం ద్వారానూ సంస్కరణలకు సంబంధించిన అభివృద్ధికర కార్యక్రమాలను అమలు పరచటం ద్వారానూ దాని ఆహారోత్పత్తి మరింత పెంపు చేయబడుతున్నది.

'పారిశ్రామిక రంగంలో మనం సాధించిన అభివృద్ధి అభినందనీయంగా ఉన్నది. మన రాష్ట్రంలోని పారిశ్రామిక సాధన సంపత్తిని అభివృద్ధి పరచే విషయంలో మన ప్రభుత్వం సర్వ ప్రయత్నాలు చేయటానికి సంసిద్ధంగా ఉన్నది.

'సమాజ వికాస కేంద్రాలు, జాతీయాభివృద్ధి పథకాలు మంచి అభివృద్ధికే పాటుపడినాయి. మూడేళ్ళ కాలంలో, మనం ఆ రంగాలలో చాలా ముందుకు వెళ్ళడం జరిగింది.

ప్రభుత్వ వ్యవహారాలలో ప్రజల పాలుపంచుకోవటం ఎంతగా సన్నిహిత సంబంధాన్ని కలిగించి, పరిపాలనా వికేంద్రీకరణకు దారి తీయటానికి మన ప్రభుత్వం, జిల్లాకౌన్సిళ్ళు, పంచాయతీ సంఘం చొప్పున 20 జిల్లాలలోను 20 సంఘాలను నెలకొల్పింది. అవి 1959 జూలై 1వ తేదీనుంచి పరిపాలన సాగిస్తాయి. అది మన ప్రభుత్వం జరిపిన అద్భుత చర్య.

'ఇంతవరకు మన రాష్ట్రం సాధించిన ఘనకార్యాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. మనం సాధించవలసినది ఇంకా ఎంతో ఉన్నది. ఇప్పుడు మనకు ప్రధానంగా కావలసినవి తీవ్ర కృషి, ఐక్యత, క్రమశిక్షణ, పరస్పర సౌభ్రాతృత్వ భావం, సహనం, పరస్పర గౌరవం అన్నవి. మన రాష్ట్రాభివృద్ధికి మన ప్రభుత్వం చేయగల కృషి అంతా చేస్తుంది, కాని, అభివృద్ధి అన్న ప్రజలు, ప్రభుత్వము సంయుక్తంగా చేయవలసిన కృషి, నిజానికి ఆ కృషి సంపూర్ణంగా ప్రజల ద్వారా జరిగేదిగా ఉండాలి. అందుకనే ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సుకోసం, అభివృద్ధికోసం యీ రోజున మన ముందరము శక్తివంచన లేకుండా పాటుపడటానికి శపథం తీసుకుందాము.'

ఇండోనేషియాలోని డచ్ వ్యాపార సంస్థలు

జాతీయం చేయటానికి ప్రభుత్వ నిశ్చయం

జకార్తా అక్టోబర్ 31

ఇండోనేషియాలోని డచ్ వ్యాపార సంస్థలన్నింటిని జాతీయం చేయాలని నేడు ప్రభుత్వం నిశ్చయించినదని "అంటారా" వార్తాసంస్థ ప్రకటించినది.

ఇండోనేషియా పార్లమెంట్ ఈ సంవత్సరం ఇందుకు సంబంధించి ఒక బిల్లును ఆమోదించగలదని నేడు జకార్తాలో ఒక ప్రకటన తెలుపుతోంది.

డచ్ ఆర్థిక మంత్రి సుమిటిరియస్ గిరిగి సాధ్యం చేసుకోవాలని గత డిసెంబర్ నెలలో ఆదోళన జరిగినప్పుడు దేశంలోని డచ్ సంస్థలన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. అయితే ఈ సంస్థలను ప్రభుత్వం ఆజమాయిషీ మాత్రమే చేస్తున్నదనీ, జాతీయ ఆర్థిక వ్యవస్థ సొత్తుగా ఉండటానికి ప్రభుత్వం ఈ చర్యను గైకొన్నదనీ లోగడ ప్రకటించినది. డచ్ సంస్థల భవితవ్యం గూర్చి ఇంతవరకు ఎన్నోరకాల ఊహాగానాలు సాగాయి.

అసెంబ్లీ క్వార్టర్స్‌లో ఇతరుల నివాసం

సభ్యులకు స్పీకర్ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 31

రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు తమకు కేటాయించిన ఇళ్ళను ఇతరులకు అద్దెకిచ్చే ఆచారాన్ని స్పీకర్ కాశేశ్వరరావుగారు తీవ్రంగా నిరసించారు.

ఈ విషయమై రాష్ట్ర అసెంబ్లీ సభ్యులకు ఆయన రెండో సారి నోటీసు పంపుతూ "చాలా మంది శాసన సభ్యులు తమకు కేటాయించిన ఇళ్లను పూర్తిగానూ, కొంత భాగంగానూ ఇతరులకు అద్దెకిచ్చి తమకు కల్పించిన సౌకర్యాన్ని దుర్వినియోగం చేస్తున్నట్టు తెలియవస్తున్నదనీ, ఈ దురాచారాన్ని ఎంత మాత్రం సహించటం జరగ" దనీ స్పీకర్ హెచ్చరించారు.

"అసెంబ్లీ సభ్యులు పుణ్యం కొద్దీ తన్న మరెవ్వరు స్థిరంగా వారికి కేటాయించిన ఇళ్ళలో ఉండ కూడదు. అసెంబ్లీ సభ్యులు తమకు కేటాయించిన ఇళ్ళను పూర్తిగా అద్దెకు ఇచ్చివేస్తున్నారని, లేదా అసెంబ్లీ సమావేశాలకు వచ్చినప్పుడు ఉండడానికి ఒక గదిని అట్టిపెట్టుకొని, తక్కిన భాగాన్ని అద్దెకిస్తున్నారని నా దృష్టికి తీసుకొనిరావడం జరిగింది, అని స్పీకరు నోటీసులో తెలిపారు.

ఆఖరుసంగా ఈ ఇళ్ళలో కాపురం ఉంటున్న వారిని వెంటనే పంపివేయాలని స్పీకర్ ఆదేశించారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, అక్టోబరు 31	
ఆరంభ ధర	36 26
ముగింపు ధర	36 27

సిద్ధ మకరధ్వజ మాత్రలు

వీటియందు బంగారు మధికంగా కలియును. కావున క్షయ, దగ్గు, ఆయాసము, అతిమూత్రము, మధుమేహము శుక్లక్షయము, నపుంసకత్వము మొదలగు వ్యాధులను నశింపజేయును. మరియు పక్షపాతము జీర్ణించిన నవాయు వ్యాధులు, జీర్ణించిన సెగ వ్యాధులు, బలహీనత, వాత వ్యాధులు ఉన్మాదము, అజీర్ణము, కుష్ఠించుట మొదలగు వ్యాధులను నశింపజేయును. రక్తశుద్ధి జేయును శరీరమునకు కాంతిని, ముఖమునకు తేజస్సు కలిగించును. ఇంత యేల? సమస్త వ్యాధులను నశింప జేయుననుటలో నెంత మాత్రము సందేహము లేదు.

వీటిని రాజౌషధముగా సేవించునపుడు భోజనమైన వెంటనే కాంబాలముతో సేవింపవలయును: ఇది నాడికి పుష్టిని కలిగించును. రక్త వృద్ధిని రక్తశుద్ధిని జేసి నరములకు బలమును కలిగించుటలో శ్రేష్ఠమయినదగుటచే శుక్ల దోషములను, అక్త దోషములను పోగొట్టి సంతానము లేనివారికి గూడా సత్సంతానము కలిగించును. నవాయు గాని, సెగగాని జీర్ణించుటచే గల్గిన బుతుశూల, గర్భ స్రావములు, నేత్రములు ఎర్రగ నుండుట, శరీరము వెచ్చగ నుండుట, చేతులు నల్లగ నుండుట, గర్భము తరచుగా పోవుట, పుట్టిన పిల్లలు తరచుగా మృతినొందుట మొదలగు వానిని నిస్సందేహముగా నశింప జేయును.

40 మాత్రలు రూ॥ 15-0-0

శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు, రాజమండ్రి

సమితి పరిశీలకుల ఉపసంహరణకు లెబనాన్ విజ్ఞప్తి

భద్రతామండలి సమావేశం అవసరం తావచ్చునట

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, అక్టోబరు 31

లెబనాన్ లోని ఐక్యరాజ్య సమితి పరిశీలక దళం ఉపసంహరించ వలసి లెబనీస్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసిన దానంలో ఈ విషయం పరిశీలించటానికి, భద్రతా మండలి మరొక సారి సమావేశం కావలసిన అవసరం ఉండ వచ్చునని విశ్వసనీయవర్గాలవల్ల తెలుస్తున్నది.

తమకు తెలిసినంత మట్టుకు, ఐక్యరాజ్య సమితి పరిశీలక దళం ఉపసంహరణను కోరగలమని విన్న ప్రధాని రషీద్ కరామీ చేసిన ప్రకటనకు లెబనీస్ ప్రభుత్వం అధికారికంగా అచరణ పెట్టలేదని పై వర్గాలవారు చెప్పినారు. లెబనీస్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసిన వెంటనే ఉపసంహరణ కార్యక్రమం ప్రారంభం కావలసిన ఇబ్బందులు లేవనీ, అయితే పరిశీలకుల సంఖ్యను తగ్గించటానికి శ్రీ హామర్ షెల్డు చర్యలను తీసుకొనవలసిన అవసరమున్నదనీ వీరు అంటున్నారు.

లెబనాన్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి వస్తున్నందుకు పశ్చిమ వర్గాలవారు హర్షం వెలిబుచ్చారు. పరిస్థితులు తమ స్థిరపడే వరకు పరిశీలక దళం అక్కడ ఉండటం అవసరమని వారు అంటున్నారు. లెబనాన్‌లోకి ఇతరులు రాకుండా నుంచి దొంగతనంగా అయుధాలు రవాణా జరగకుండా చూడటానికి సమితి దళం నియమించబడినది.

బ్రిటిష్ లేబర్ పార్టీ అధ్యక్షుడుగా గైట్‌స్కెల్ ఎన్నిక

లండన్, అక్టోబరు 31

బ్రిటిష్ లేబర్ పార్టీ పార్లమెంటరీ లేబర్ పక్షాల అధ్యక్షుడుగా నేడు శ్రీ హూగ్ గైట్‌స్కెల్ తిరిగి ఎన్నికైనారు.

ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది.

కేరళ కార్మిక వివాదంపై చర్చలు

ఎర్నాకుళం, అక్టోబరు 31

కేరళ తోట కార్మికుల ప్రతినిధులు మేనేజ్‌మెంటుల ప్రతినిధులు నేడక్కడ సమావేశమై నాలుగు గంటలపాటు చర్చలు జరిపారు రాష్ట్ర కార్మిక శాఖ శ్రీ థామస్ కూడా సమావేశానికి హాజరయినారు. సమావేశంలో

గజ్వేల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం తథ్యం

శ్రీ పి. రంగారెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 31

గజ్వేలు నియోజక వర్గంనుంచి అసెంబ్లీకి జరుగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. నరసింహారెడ్డి పెద్ద మెజారిటీతో గెలువటం తథ్యమని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నేడు అన్నారు.

శ్రీ రంగారెడ్డిగారు గత మూడు రోజులలో గజ్వేల్ నియోజక వర్గంలో పర్యటన జరిపి తిరిగి వచ్చారు.

కమ్యూనిస్టు పార్టీ తమ అభ్యర్థిని ఉపసంహరించుకొని స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తున్నదని కాని, ప్రజలు ఈ ఎత్తును బాగా అర్థం చేసుకున్నారని, వారికి తగు విధమయిన సమాధానం ఇవ్వటానికి కూడా సిద్ధంగా ఉన్నారని శ్రీ రంగారెడ్డి అన్నారు.

గత మూడు వారాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నియోజక వర్గంలోని గ్రామ గ్రామానికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య సూత్రాలను అవలంబించటం ద్వారా సోషలిస్టు సమాజం స్థాపించటానికి కంకణం కట్టుకున్నదని, అదే సమయంలో కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం దమననీతిని అనుసరిస్తూ ప్రజాస్వామ్యాలను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నదని ఆకారణం చేత కాంగ్రెస్‌కే ఓటువేయటం అవసరమని ప్రజలకు వివరించినట్లు చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ ఈ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారాన్ని చాలా కట్టుదిట్టంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. కాని కమ్యూనిస్టులు రౌడీ చర్యలకు పూనుకుంటున్నందుకు ఆయన విచారాన్ని ప్రకటించారు.

కమ్యూనిస్టులకు, వారి అభ్యర్థులకు తగుసమాధాన మివ్వాలని ఆయన ఓటర్లను కోరారు.

గత మూడురోజులలో శ్రీ రంగారెడ్డి తూప్రాన్, వారిగి, రామాయంపేట, గజ్వేల్, వరంగల్, యిలుగు ప్రాంతాలలో పర్యటించి పలు సభలలో ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ: కొన్ని దృశ్యాలు



1953 నవంబర్ 1వ తేదీన ఫతేమైదాన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రారంభోత్సవం చేశారు. సభా కార్యక్రమం ప్రారంభం కావటానికి ముందు కుమారి టి. సూర్యకుమారి ప్రార్థనగీతం పాడుతున్న దృశ్యం.

పబ్లిక్ గార్డెన్ లో జరిగిన ముగింపు కార్యక్రమాలు ప్రారంభం చేసిన అల్పాహార విందు



నూతన రాష్ట్రానికి ప్రధానోత్సవం జరపటానికి వచ్చిన ప్రధాని శ్రీ నెహ్రూకు బేగంపేట విమానాశ్రయంలో కిషన్ నవాబు, గవర్నర్ ప్రభుదాస్, అవిభక్త హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు, శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగత మిస్తున్న దృశ్యం.

అణ్వస్త్ర పరీక్షల విరమణకు రష్యా సంసిద్ధత

జెనీవా, అక్టోబర్ 31

పాశ్చాత్య శాస్త్రజ్ఞులు సూచించిన కంట్రోల్ పద్ధతి ప్రకారం అణ్వస్త్ర పరీక్షల విరమణ ఒప్పందం చేసుకొనటానికి రష్యా నేడు సంసిద్ధతను ప్రకటించినది.

అణ్వస్త్ర పరీక్షల విరమణకు సంబంధించి ఇక్కడ ప్రారంభమైన మూడు అణ్వస్త్ర రాజ్యాల సమావేశాలలో రష్యా ప్రతినిధి శ్రీ సెమెన్ సరాపిన్ ఈ వివరాలు ప్రకటించారు.

అణ్వస్త్ర పరీక్షల విరమణ ఒప్పందానికి సంబంధించి తన ప్రతిపాదనలు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, అణ్వస్త్ర ప్రయోగాల విరమణ సమస్యపై ప్రధానంగా చర్చ జరిగినది.

జెనీవా, అక్టోబరు 31

మంత్రుల స్థాయిలో పరస్పరంగా దౌత్య సంబంధాలను యేర్పరచుకోవటానికి సిలోన్, అఫ్గానిస్తాన్‌లు సిద్ధమయినట్లు వార్తలు.

అహమ్మదాబాద్ కాల్పులపై విచారణ

బొంబాయి, అక్టోబర్ 31

అహమ్మదాబాద్ నగరంలో జరిగిన పోలీసుల కాల్పులపై విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినది. బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కొత్వాల్ విచారణ జరుపుతారు.

జెనీవా చర్చలలో విదేశాంగ మంత్రులు

పాల్గొనాలి

బ్రిటన్, అమెరికాలకు రష్యా సూచన

మాస్కో అక్టోబర్ 31

అణ్వస్త్ర పరీక్షల విరమణకు సంబంధించి జెనీవాలో జరుగనున్న మూడు అణ్వస్త్ర రాజ్యాల సమావేశంలో ఆయారాజ్యాల విదేశాంగ మంత్రులు కూడా పాల్గొనాలని రష్యా నిన్న రాత్రి ప్రకటించినది.

విదేశాంగ మంత్రులు కూడా సమావేశంలో పాల్గొనటంవల్ల నిష్ఫలదేవాంగా ఫలితం త్వరగా సాధించబడగలదని, రష్యా, బ్రిటన్, అమెరికాలకు లేఖల ద్వారా తెలియ జేసినది.

రష్యన్ రచయిత పట్ల స్వీడిష్ అకాడమీ

సానుభూతి

స్టాక్‌హోం, అక్టోబరు 31

సోవియట్ రచయిత బోరిస్ పాస్టర్‌నక్, వాఙ్మయంలో తనకు ప్రసాదించబడిన నోబుల్ బహుమతిని తిరస్కరించటంమీద స్వీడిష్ అకాడమీ నిన్నటి ఇక్కడ గంటన్నర సేపు రోజంతా చర్చ జరిపి, తనకు నిర్ణయంపట్ల అమిత మైన విచారాన్ని, తనపట్ల సానుభూతిని, గౌరవాన్ని వెలిబుచ్చుతూ ఒక తంతిని పంపటానికి నిశ్చయించుకున్నది.

మాస్కో వెబుసల ఉన్నతనయి లలో పాస్టర్‌నక్ ప్రస్తుతం ఒంటరి జీవితాన్ని గడుపుతున్నాడు, గతరాత్రి తన్ను చూడటానికి వచ్చిన వారితో నా బహుమతిమీద రష్యాలో బయలుదేరిన గాలిదుమారం నుంచి క్షేమంగా తప్పుకుని బయట పడట్నాకి మౌనం వహించి యేదెలా జరిగేది చూస్తూ కూర్చోవటం ఒకటే మార్గం అని పాస్టర్‌నక్ అన్నాడు.

దక్షిణ మండల ఆహార మంత్రుల సమావేశం

నవంబర్ 7వ తేదీన న్యూఢిల్లీలో

హైదరాబాద్, అక్టోబరు 31

దక్షిణ ఆహార మండల రాష్ట్రాయిన ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ ఆహార మంత్రుల సమావేశం నవంబర్ 7వ తేదీన ఢిల్లీలో జరుగుతుంది.

సమావేశంలో పాల్గొనటానికిగాను రాష్ట్ర మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నవంబర్ 6వ తేదీన ఢిల్లీకి బయలు దేరారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో
అందరకూ మా అభినందనలు...
దీపావళికై మీరు కొనితీరవలసిన పట్టేత వస్త్రాలు వచ్చినవి
ధరలలో 12 నుంచి 25 వ. వరకు తగ్గింపు
ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్
నాంపల్లి స్టేషన్ ఎదుగుగా, హైదరాబాద్
వస్త్ర ఫ్యాషన్‌లను సృష్టించే పట్టేతవస్త్రాలకై నా మాదగ్గరకు విచ్చేయండి
(Jamsheed)

విళంబినామ సంవత్సరం
శనివారం, నవంబరు 1, 1958
అశ్వయుజ బహు పంచమి
పంచమి రా॥ 8 40
మృగ రా॥ 10 49
వర్జ్యం రా॥ 7.33 మె॥ 9 03

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు	
సంపాదక వర్గం	4809
మేనేజ్‌మెంట్	4950

శనివారం, నవ. బరు 1, 1958

సమైక్య కృషి. అవసరం

(నేటికి సరిగ్గా రెండు సంవత్సరాల కితం తక్కిన పునర్వ్యవస్థీకృత సమైక్య భాషా రాష్ట్రాలతోపాటు ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రారంభోత్సవం జరిగినది. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సభయందు చేసిన ముక్కోటి తెలుగు ప్రజలను తిరిగి— శతాబ్దాల ఎడబాటు అనంతరం— "మళ్ళ ముడిబిగించి" నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ రాజధాని భాగ్యనగరంలో ఆనంద కోలాహలానికి మేరలేదు. సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఆ రోజున తెలుగుజాతి చరిత్రలో మహోజ్వలమైన ఒక నూతనాధ్యాయం ప్రారంభమైనది.

భారతదేశం సుసౌష్టవమైన 14 రాష్ట్రాలుగా పునర్వ్యవస్థీకరించబడటం అన్నది నిజంగా ఆంధ్రులకు గొప్ప గర్వకారణం. భాషా రాష్ట్రోద్యమానికి సారథ్యం వహించిన వారు ఆంధ్రులే. సుమారు 40 సంవత్సరాల క్రితం ఆంధ్ర దేశంలో శ్రీ కొండా వెంకటప్పయ్య ప్రభృతులు లేవదీసిన భాషా రాష్ట్ర నినాదం క్రమంగా దేశం నలుమూలలా వ్యాపించి, ప్రచండమైన ప్రజా ఉద్యమంగా రూపొందినది. ఉద్యమాన్ని ప్రారంభించటమేగాకుండా, ఉద్యమ లక్ష్యాన్ని సాధించటంలో కూడా ఆంధ్రులు తక్కిన భాషలవారికి మార్గదర్శకులైనారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి అత్మార్పణతో ఆంధ్రుల స్వరాష్ట్రోద్యమం అడ్డరాని ఒక మహాశక్తిగా విజృంభించి 1953లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అవతరించినది. ఆంధ్రులు సాధించిన విజయం ఇతర భాషలవారిలో నూతనోత్సాహాన్ని రేకెత్తించగా, వారు కూడా తమ ఉద్యమాలను తీవ్రతరం చేశారు. దీని ఫలితంగానే ఫజల్ అలీ సంఘం నియమింపబడింది.

ఆవిభక్తి మద్రాసు రాష్ట్రంలోని తెలుగుజిల్లాలతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని సాధించటానికి ఆంధ్రప్రాంతంవారు సాటిలేని త్యాగాలు చేయగా, విశాలాంధ్రను సాధించటంలో తెలంగాణా ప్రజలు చెప్పరాని త్యాగాలు వహించారు హైదరాబాద్ రాష్ట్రవిభజన, ఆంధ్ర ప్రాంతతో తెలంగాణా ఏకీకరణ జరగక పోతే ముక్కోటి ఆంధ్రులు చిరకాలంగా కలలుగన్న విశాలాంధ్ర ఏర్పడేదే కాదు. హైదరాబాద్ విభజనకు, ఆంధ్రరాష్ట్రంతో తెలంగాణా ఏకీకరణకు అనేక శక్తులు అనేక విధాల ప్రతిబంధకాలు సృష్టించటానికి ప్రయత్నించినవి. వీటిని అధిగమించటానికి శ్రీ బూర్గుల రామకృష్ణరావు, శ్రీ బి. గోపాలరెడ్డి ప్రభృతులు తెలంగాణాలో బహ్మాండమైన ప్రజా ఉద్యమాన్ని లేవదీసారు. ఢిల్లీలోని కాంగ్రెస్ అగ్రనాయకుల పోత్సాహం వల్ల సమిష్టి ఉద్యమ నిర్వహణలో తెలంగాణా ప్రజలు ప్రదర్శించిన ధైర్య సాహసాల వల్ల నేటి, 1956 నవంబర్ 1 వ తేదీన ముక్కోటి ఆంధ్రుల చిరకాంక్షిత స్వప్నం ఫలించి సర్వాంగ శోభితంగా విశాలాంధ్ర అవతరించినది.

ఆంధ్రరాష్ట్రం తొలిముఖ్యమంత్రిగా ఆంధ్రుల ఆరాధ్య దైవం అనిపించుకొన్న ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు పదవిని స్వీకరించటం ఎంత సముచితమో, విశాలాంధ్ర తొలి మంత్రివర్గానికి ప్రకాశంగారి శిష్యుడనని సగర్వంగా చెప్పుకుంటున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నాయకత్వం వహించటం అంత శుభసూచకం. గడచిన రెండేళ్లలో శ్రీ సంజీవరెడ్డిగారి ప్రభుత్వం అభ్యుదయ దృక్పథం, చొరవ, ధైర్యం, కార్యదీక్షగల ప్రభుత్వమని రుజువు చేసుకున్నది. వివిధరంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించటం మట్టుకేగాక, అధికార వికేంద్రీకరణ, భూసంస్కరణలు మున్నగు విషయాలలో ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసి, మొత్తం దేశానికే మార్గదర్శకమైనది.

అయితే, ఇంతవరకు సాధించిన అభివృద్ధి ప్రశంసనీయమే అయినప్పటికీ, ఇక ముందు చేయవలసిన కృషి దృష్ట్యా చూస్తే, ఇది అత్యల్పమని తోచక మానదు. ఈవిషయం రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తెలుసు. ముఖ్యంగా, పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం విషయంలో చెప్పుకోదగినంత కృషి జరగనే లేదు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై శీతకన్ను వేయటం ఇంతవరకు కొంత నిరుత్సాహ కారణంగా ఉన్న మాటనిజమే. అయితే రాష్ట్ర ప్రజలు సమైక్యంగా, శక్తి వంచన లేకుండా కృషిచేయటానికి ముందుకువచ్చినవాడు రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందటం తథ్యం. దురదృష్టవశాత్తు, విశాలాంధ్ర అవతరించి రెండు సంవత్సరాలు కావచ్చినా, ఆంధ్ర, తెలంగాణా ప్రజలమధ్య భావ సమైక్యత ఇంకా పూర్తిగా సాధించబడలేదు. రాష్ట్ర భవిష్యత్తు ప్రజల సమైక్య కృషిపై ఆధారపడి ఉంటుంది కనుక ఉభయ ప్రాంతాలకు చెందిన నాయకులు ఇందుకు శక్తివంచన లేకుండా పాటుపడవలసి ఉన్నది

గవర్నర్ శ్రీ; సీతారామ పవార్

శ్రీ నీలం సంజీవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ అవతరించి ఇప్పటికి రెండేళ్ళయింది. దేశంలో వాల్లవ పెద్ద రాష్ట్రం కనుక మొట్టమొదట అనేక పెద్ద పెద్ద సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ క్రమేణా అవన్నీ ఒక్కటొక్కటే పరిష్కారమయి రాష్ట్రానికి ఇప్పుడు కొంత స్వాస్థ్యం చేకూరింది. చెప్పుకోదగిన ఘన కార్యాలు కూడా కొన్ని సాధించబడ్డాయి. ప్రత్యేకించి సామాజిక అభివృద్ధి ఇత్యాది రంగాలలో గణనీయమైన విజయాలు సాధించబడ్డాయి. అహోరాత్రోత్పత్తి పెరుగుతున్నది. పొగ్గు ఉత్పత్తి కూడా పెద్ద ప్రాజెక్టులు, చిన్న ప్రాజెక్టులు అనేకం చురుకుగా నిర్మించబడుతున్నాయి. శాంతియుత వాతావరణం నెలకొంది. అభివృద్ధి కార్యక్రమాలు సంతృప్తికరంగా సాగిపోతున్నాయి. కృష్ణా బ్యారేజ్, తుంగభద్ర ఎగువ కాలువ, నాగార్జున సాగర్ వద్ద రోడ్డు వంతెన, నల్లగొండ జిల్లాలో పాలేరు వంతెన మొదలైన కార్యక్రమాలు అనేకం పూర్తి అయాయి. కర్నూలులో వైద్య కళాశాల స్థాపన ఒక ప్రత్యేక విజయం. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా వివిధ కళాశాలలు వెలుస్తున్నాయి, విద్యా సంస్థలను స్థాపించటంలోను, ప్రజారోగ్యంవిషయంలోను గమనించదగిన అభివృద్ధి సాధించబడింది.

ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చెప్పాలంటే తొలిసారిగా ఈ యేడాది (1958-59) మిగులు బడ్జెట్‌నుచూశాం. ముమ్మాటికి ఇది గర్వించదగిన విషయమే. ఆదాయం 98 66 కోట్ల రూపాయలు ఉంటే ఖర్చు 63 87 కోట్ల రూపాయలు, రాష్ట్ర ఆర్థిక స్థితి కట్టుబట్టుగా ఉన్నదనేటందుకు మరొక కారణం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 5 కోట్ల రుణం శతశాతం విజయవంతంగా వసూలయింది. తక్కువ జీతాలు తెచ్చుకొనే ప్రభుత్వోద్యోగులు, కార్మికుల కోర్కెలను తీర్చటానికిగాను ప్రభుత్వం ఇటీవలే కొన్ని నిర్ణయాలను ప్రకటించింది దీని మూలంగా ప్రభుత్వ వ్యయంలో ఏటా రెండున్నర కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు కాగలవు.

శ్రీ వల్లూరి బసవరాజు

ద్వితీయ ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయప్రణాళిక క్రింద జరిగిన కృషిని భారతదేశం మొత్తంపై సాధించబడిన విజయాలతో పోల్చవచ్చు. ప్రణాళిక మొత్తం వ్యయం 175 74 కోట్లరూపాయలలోను ఈ సంవత్సరాంతం నాటికి 84 కోట్ల రూపాయల వరకు ఖర్చు కావచ్చు ప్రణాళిక మొదటిరెండేళ్ళలోను ఆంధ్ర ప్రాంతంలో కేటాయించబడిన మొత్తం 43.7 కోట్ల రూపాయలలో 9.98 కోట్ల రూపాయల వరకు ఖర్చయినది.

తెలంగాణా ప్రాంతంలో కేటాయించబడిన మొత్తం 20 6 కోట్ల రూపాయలలోను 18.8 కోట్ల రూపాయలు ఖర్చయాయి, తెలంగాణా గ్రామాలకి సంబంధించి ప్రణాళిక పద్దులో ఏర్పడిన లోటును శక్తిమేరకు టానికి గాను తెలంగాణా ప్రాంతానికి ఈ యేడాది అదనంగా మరో 8 కోట్ల రూపాయలు ఎక్కువ చేయబడ్డాయి

భూ సంస్కరణలు

భూ కమతాలకు పరిమితిని విధించటానికి సంబంధించి ఆ సందర్భంలో



శ్రీ కళావెంకటరావు

ఎదురయే వివిధ సమస్యలను పరిశీలించిన అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ఒక బిల్లు ప్రవేశపెట్టబడింది. బిల్లులోని పతిపాదనలన్నిటినీ ప్లానింగ్ కమిషన్ వారు అంగీకరించారు. భూస్వామ్యంలోని వ్యత్యాసాలను తొలగించి సాగుబడిని, ఉత్పత్తిని అధికతరం చేయటమే ఈ బిల్లు లక్ష్యం. భూమిశిస్తు వసూళ్ళకు సంబంధించి రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఎదురౌతున్న సమస్యలు నీటి తీరువా రేట్లను పరిశీలించటానికి గాను ఒక కమిటీ కూడా ఏర్పాటు చేయబడినది.

నీటి పారుదల

రాష్ట్రానికి గర్వకారణమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఇటు ఎగువట్ట విషయంలోను, కాలువల త్వరం విషయంలోను, అభ్యుదయవంతంగా సాగుతున్నది. నీటి పారుదలకు సంబంధించి మొదటి ప్రణాళికలో తలపెట్టబడిన పథకాలలో చాలా మట్టుకు పూర్తి అయాయి. కొన్ని పూర్తి అవుతున్నాయి, వీటిలో కృష్ణా బ్యారేజ్, తుంగభద్ర దిగువ కాలువ రొంపేరు ప్రాజెక్టు, పైరవాగు తిప్ప ప్రాజెక్టు ఎగువ పెన్నారు ప్రాజెక్టు రాళ్ళపాడు ప్రాజెక్టు మొదలైన వాటి నిముఖ్యంగా పేర్కొనాలి తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణానికి సంబంధించి ప్రాథమిక కార్యక్రమాలు

శ్రీ కె. వి. నరసింగరావు

పూర్తి అయినవి. రాళ్ళోలిలోని కెనాల్ పథకాన్ని (మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి) తుంగభద్రకి పూర్తి చేయటానికి నడుంబిగించి పూర్తి అయింది. కుడి ప్రాజెక్టులో పని శరవేగంగా జరుగుతున్నది వరదల మూలంగా ఇటీవల కర్దం ప్రాజెక్టుకు సంభవించిన నష్టాలు, (గండ్లు) దానికి కారణభూతమైన పరిస్థితులను పరిశీలించటానికి గాను ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయబోతున్నది. పోచంపాడు వంటి ఆధార ప్రాజెక్టులకు సంబంధించి పరిశీలన త్వరలోనే పూర్తి కావచ్చు. గండ్లు డ్డ చెరువులను మరమ్మతు చేయటానికి, మైనర్ ఇరిగేషన్ పథకాలకగినన్ని అవకాశాలు కల్పించబడ్డాయి.

ఆయా ప్రాజెక్టుల క్రింద ఆయకట్టు ప్రాంతాలను త్వరితగతిని విస్తరించే యటానికిగాను రెవెన్యూ బోర్డులో ఒక సభ్యుడికి ఆ బాధ్యత అప్పగించబడినది. ఆంధ్ర ప్రాంతంలోని ఇరిగేషన్ డెవలప్‌మెంటు బోర్డు కార్యక్రమం రాష్ట్రం అంతటికి విస్తరించబడినది.

వరదల నిరోధం

వరద ప్రమాదాలను నిరోధించటానికి సంబంధించి రాష్ట్రంలో ప్రస్తుతం 20 పథకాలు నిర్మాణంలో ఉన్నాయి, వాటిలో బుడమేరు మళ్ళింపు పథకం, నాగార్జున తుంగభద్ర ముగురు పల్లవ పథకం, సీతానగర్ నుంచి వైకుంఠపురం వరకు వరద గట్ల నిర్మాణ పథకం, బుడమేరు వరదగట్ల పథకం, పమగుపల్లి వరదగట్టులో 2/4 మైలు నుంచి వైకుంఠేయ ఎడమ వైపు వరదగట్టులో 5 4/5 మైలు వరకు వరద గట్లను నిర్మించటం మొదలైన పథకాలు ప్రధానమైనవి. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు లభించినట్లయితే 1959 సంవత్సరాంతం నాటికి ఈ పథకాలన్నీ పూర్తి కావచ్చు. తెలంగాణాలో వరదల వల్ల ఏయే గ్రామాలకు నష్టం కలిగిందో వివరాలు సేకరించబడుతున్నాయి, అవసరమైన చోట్ల వరద గట్లు నిర్మించబడగలవు.

విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి అభివృద్ధికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ అవతరించిన మొదటి సంవత్సరంలో ఎంత వేగంతో కృషి సాగిందో రెండవ సంవత్సరం కూడా అదే వేగంతో కృషి సాగింది. మాచ్‌ఖండ్ జలవిద్యుచ్ఛక్తి పథకం క్రింద 4,5,6 యూనిట్లలో 'పెన్-స్టాక్' పైపులను నెలకొల్పటం పూర్తి అయింది, 21,250 కిలోవాట్ల శక్తి గలిగిన ఈ యూనిట్ల ఏర్పాటు చురుకుగా సాగుతున్నది 4,5,6 ఉత్పాదక యూనిట్లు 1958-59 సంవత్సరాంతం నాటికి పని ప్రారంభిస్తాయని భావించబడుతున్నది.

శ్రీ ఎస్. వి. పి పట్టాభి రామారావు

9000 కిలోవాట్ల శక్తి కలిగిన రెండు యంత్రాలు హంపీ పవర్ హౌస్ వద్ద నెలకొల్పబడినవి రెండు ఉత్పాదక యంత్రాలు (ఒక్కొక్కటి 9 వేల కిలోవాట్ల శక్తికలది) రాయలసీమ ప్రాంతానికి విద్యుచ్ఛక్తిని అందజేస్తున్నాయి హంపీ వద్ద రెండు యూనిట్లను నెలకొల్పడంలో తుంగభద్ర జలవిద్యుచ్ఛక్తి పథకానికి సంబంధించిన పనిలో (హంపీవద్ద మూడవ యూనిట్‌ను నెలకొల్పడం మినహాయించి) మొదటి దశ కార్యక్రమం పూర్తి అయింది,

రెండవ దశ కార్యక్రమం-డామ్ పవర్ హౌస్ వద్ద 9 వేల కిలోవాట్ల శక్తి గలిగిన రెండు యూనిట్లను, హంపీ పవర్ హౌస్‌వద్ద మరొక యూనిట్‌ను నెలకొల్పటం-విదేశ మారక ద్రవ్యం విడుదల చేయబడిన వెంటనే ప్రారంభించ బడుతుంది,

1958 అక్టోబర్ 31వ తేదీతో ఆంధ్ర ప్రాంతంలో దాదాపు 220 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయబడి ఉంటుంది, కొత్తగా విద్యుచ్ఛక్తి లభించిన గ్రామాల సంఖ్య 1967 నుంచి 1291 వరకు పెరిగినది. కడివిడివద్ద పెద్ద మూగానీస్ ఫ్యాక్టరీకి విద్యుచ్ఛక్తి సరఫరా (పార్ట్ సప్లయి) నిస్తున్నారు. తయబడింది. పరిశ్రమ పట్టణంలోని జాల్ చెక్స్ నూనె శుద్ధి కర్మాగారాలకు, కృష్ణా సిమ్మెంట్ ఫ్యాక్టరీ, మాచెర్లలోని సిమ్మెంట్ ఫ్యాక్టరీకి రాష్ట్రం అవసరాలు నిరూపిస్తే వరకు 66 కె వి ఫీడర్ నిర్మాణం, రామగుండం నుంచి వరంగల్ వరకు 66 కె వి లైన్ నిర్మాణం పూర్తి అయి బెల్లంపల్లి బొగ్గు గనులకు విద్యుచ్ఛక్తి (పార్ట్ సప్లయి) అందజేయబడుతున్నది సిరిపూర్ కాగితం మిల్లులకు, మాచెర్లలోని సిమ్మెంటు ఫ్యాక్టరీకి, సిరిపూర్ వద్ద బట్టల మిల్లులకు విద్యుచ్ఛక్తిని విస్తరించ ఏర్పాటు గా చేయబడుతున్నాయి రామగుండం నుంచి హైదరాబాద్ వరకు 1958 అక్టోబర్ 31వ తేదీతో 66 కె వి లైన్ ఏర్పాటు పూర్తి అయి రామగుండం పవర్ స్టేషన్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అందజేయటానికి అవకాశం ఏర్పడలేదు.

శ్రీ అవగాని భగవంతరావు

విద్యుచ్ఛక్తి వీలైనంత ఎక్కువ మందికి ప్రజలకు అందజేయటానికి గాను ఇంట నగరాలలోని విద్యుచ్ఛక్తి సరఫరా యంత్రాంగం పునర్ నిర్మించబడింది

తెలంగాణాలో 1958 అక్టోబర్ 31వ తేదీనాటికి అదనంగా 180 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయబడింది. దీనితో 1957 నవంబర్ 1 నుంచి 1958 అక్టోబర్ 31 వ తేదీవరకు గల మధ్య కాలంలో విద్యుచ్ఛక్తి పొందిన గ్రామాల సంఖ్య 28 నుంచి 160 వరకు పెరిగినది.

ఆహారోత్పత్తి

ద్వితీయ ప్రణాళిక ఆరంభం నాటికి ఆంధ్ర ప్రదేశ్‌లో సాలు సరి ఆహారోత్పత్తి 64.21 లక్షల టన్నుల వరకు ఉన్నది. ద్వితీయ ప్రణాళిక పూర్తి అయే

శ్రీ డి సంజీవయ్య

నాటికి ఈ ఉత్పత్తిని 70,34 లక్షల టన్నుల వరకు పెంచటానికి పథకాలు చేయబడ్డాయి అంటే వెనుకటి ఉత్పత్తిలో నూటికి 10 8 వంతుల అభివృద్ధి సాధించటమన్నమాట. గత ఏడాది 8,19 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తి సాధిస్తే తప్పదాది 6.89 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తిని సాధించటానికి సంకల్పించబడింది. దీనికిగాను రబీ ఎరువు మందు కడితర మార్గాలు అవలంబించబడ్డాయి, కర్నూలు కడప కాలువ ప్రాంతంలోను, గోదావరి డెల్టా ప్రదేశం క్రింద

శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు

పంచిన మొదటి సంవత్సరంలోనే విద్యుచ్ఛక్తి సరఫరా (ఫార్ట్ సప్లయి) విస్తృతం చేయబడింది. మాచ్‌ఖండ్ ప్రాజెక్టు రెండవ దశ పూర్తి కావటంతో పై ఫ్యాక్టరీలన్నిటికీ పూర్తి సప్లయి లభించ జేయబడుతుంది.

తెలంగాణాలో రామగుండం నుంచి

శ్రీ కొండా వెంకట రంగారెడ్డి

ఆర్థికాభివృద్ధి వివిధ ఉన్నత వర్గాలవారన్న లను చూడగోరితే, రాష్ట్రంలో సుమారు 282 సామాజిక విజ్ఞాన కేంద్రాలు పనిచేస్తున్నాయి వీటిలో 180 ప్రథమ శ్రేణి కేంద్రాలు, 45 ద్వితీయ దశ కేంద్రాలు, 34 కమ్యూనిటీ డెవలప్

శ్రీ నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్

మెంటు బాకులు, (4 బహుళార్థ సాధక పాఠశాలలతో సహా) 18 ప్రొజెక్ట్ లెవ్ పవ్ బ్లాకులు, ప్రజల సహకారం నానాటికి పెరిగి ఈ బ్లాకులలో నిర్మాణ కార్యక్రమం అత్యంత వేగంతో సాగుతున్నది ఈ బ్లాకులలో కార్యనిర్వహణకు సంబంధించి ప్రభుత్వం పెట్టుబడులో ప్రజల విరాళం నూటికి 67 వంతుల వరకు పెరిగినది. 1958 మార్చి నెలాఖరు వరకు రూ 2 కోట్ల రూపాయలు విలువ గల పనులు పూర్తి అయినవి. ఈ పనులు ప్రజల విరాళం విలువ 4 18 కోట్ల రూపాయల వరకు ఉన్నట్టు తేలినది. ప్రభుత్వం పెట్టిన ఖర్చు 7 84 కోట్ల రూపాయలు. గ్రామీణ ప్రాంతాలలో పరిపాలనా వికేంద్రీకరణకు సంబంధించి బల్వంతరాయ్ కమిటి సిఫారుసులను అమలుపర్చటంలో ఆంధ్ర ప్రదేశ్ ముందంజ వేసినది. 1958 జూలై 1 వ తేదీ నాటికి రాష్ట్రంలో జిల్లాకు ఒకటి చొప్పున 20 జిల్లా పరిషత్ సమితులు నెలకొల్పబడ్డాయి రాష్ట్ర అసెంబ్లీ వచ్చే సమావేశంలో కొత్తగా ఒక బిల్లు ఆమోదించబడటంతో సంక్షేమ సమితులు చేసే పనిని అమలుపరచే యటానికిగాను అధికార ప్రతిపత్తికై త్వరలో జిల్లా పరిషత్తులు నెలకొల్పబడతాయి వీటితోపాటు 'ప్రతి కుటుంబానికి ఒక పథకం' అన్న పేరుతో కొత్త పథకం కూడా ఒకటి తలపెట్టబడుతుంది దానిని మొదట 20 గ్రామాలలో అమలు జరుపుతారు. తత్పశ్చాత్ గ్రామాలు గ్రామాల సమిత్రకు మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తగా మూడు 'నాంకీ పథకాలు' ప్రారంభించబడతాయి

విద్య

ప్రాథమిక విద్య (6 నుంచి 11 సంవత్సరాల వారికి): ప్రాథమిక విద్యాపథకం క్రింద పాఠశాలలలో 6 నుంచి 11 వ వత్సరాల వయస్సులో ఉన్న బాలబాలికల సంఖ్యను ఆంధ్ర ప్రాంతంలో మొదటి ప్రణాళికాంతం నాటికి నున్న స్థితినుంచి అంటే 547 శాతం నుంచి ద్వితీయ ప్రణాళికాంతం నాటి 59.2 శాతం వరకు, తెలంగాణాలో 27 7 శాతంనుంచి 87 8 శాతంవరకు పెంచటానికి ప్రయత్నం సంకల్పించింది. దీనిని సాధించటానికిగాను 1957-58లో ఆంధ్ర ప్రాంతంలో 200 జూనియర్ బేసిక్ పాఠశాలలు, 210 మామూలు ప్రాథమిక పాఠశాలలు స్థాపించబడ్డాయి. అవసరమైన బోధనా పరికరాలు, సామగ్రి సమకూర్చబడ్డాయి తెలంగాణాలో 889 గ్రామీణ సూక్ష్మ పథకాలను ప్రభుత్వ పాఠశాలలుగా మార్చటంతోపాటు కొత్తగా 832 ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. అదనంగా 418 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు. ప్రాథమిక పాఠశాలలలో బోధనా ప్రమాణాన్ని అభివృద్ధి చేయటానికిగాను ఆంధ్ర ప్రాంతంలో 500 ప్రాథమిక పాఠశాలలు, తెలంగాణాలో 122 పాఠశాలలు బేసిక్ పాఠశాలలుగా మార్చబడ్డాయి.

శ్రీ మంద ముల నరసింగరావు

ప్రీ-ప్రైమరీ విద్య విషయంలో కూడా తగిన శ్రద్ధగైకొనబడింది. ఆంధ్ర ప్రాంతంలో 4 ప్రీ ప్రైమరీ పాఠశాలలు-ఒకటి ఎయిడెడ్, మూడు ప్రభుత్వానివి- తెలంగాణాలో 8 ప్రీ ప్రైమరీ పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. తెలంగాణాలోని వాటికి మాంటెస్సోరీ లీడర్ గార్టన్ విద్యా బోధనకు సంబంధించిన వికాసరాలు సమకూర్చబడ్డాయి. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో సౌకర్యాలు మిత్రం పెంచటంతోపాటు ప్రభుత్వ కిండర్ గార్టన్ స్కూలు ఒకటి స్థాపించబడింది.

ప్రాథమిక విద్య (11 నుంచి 14 సంవత్సరాల వారికి): ప్రాథమిక పాఠశాలల్లో ఈ వర్గానికి చెందిన బాలికల సంఖ్యను ఆంధ్ర ప్రాంతంలో మొదటి ప్రణాళికాంతం నాటికి ఉన్న స్థితినుంచి అంటే 26.8 శాతం నుంచి ద్వితీయ ప్రణాళికాంతం నాటికి 39 6 శాతం వరకు, తెలంగాణాలో 18.2 శాతం నుంచి 15 2 శాతం వరకు అభివృద్ధి చేయటానికి సంకల్పించబడినది. దీనికి గాను ఆంధ్ర ప్రాంతంలో 8 ప్రాథమికోన్నత పాఠశాలలను మిడిల్ స్కూళ్ళుగా మార్చటంతోపాటు వివిధ యాజమాన్యాల క్రింద

(మిగతా 6వ పేజీలో)

గడిచిన రెండేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ సాధించిన అభ్యుదయం

వివిధ రంగాలలో గణనీయమైన కృషి.

శ్రీ ఎస్. వి. పి పట్టాభి రామారావు

9000 కిలోవాట్ల శక్తి కలిగిన రెండు యంత్రాలు హంపీ పవర్ హౌస్ వద్ద నెలకొల్పబడినవి రెండు ఉత్పాదక యంత్రాలు (ఒక్కొక్కటి 9 వేల కిలోవాట్ల శక్తికలది) రాయలసీమ ప్రాంతానికి విద్యుచ్ఛక్తిని అందజేస్తున్నాయి హంపీ వద్ద రెండు యూనిట్లను నెలకొల్పడంలో తుంగభద్ర జలవిద్యుచ్ఛక్తి పథకానికి సంబంధించిన పనిలో (హంపీవద్ద మూడవ యూనిట్‌ను నెలకొల్పడం మినహాయించి) మొదటి దశ కార్యక్రమం పూర్తి అయింది,

రెండవ దశ కార్యక్రమం-డామ్ పవర్ హౌస్ వద్ద 9 వేల కిలోవాట్ల శక్తి గలిగిన రెండు యూనిట్లను, హంపీ పవర్ హౌస్‌వద్ద మరొక యూనిట్‌ను నెలకొల్పటం-విదేశ మారక ద్రవ్యం విడుదల చేయబడిన వెంటనే ప్రారంభించ బడుతుంది,

1958 అక్టోబర్ 31వ తేదీతో ఆంధ్ర ప్రాంతంలో దాదాపు 220 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయబడి ఉంటుంది, కొత్తగా విద్యుచ్ఛక్తి లభించిన గ్రామాల సంఖ్య 1967 నుంచి 1291 వరకు పెరిగినది. కడివిడివద్ద పెద్ద మూగానీస్ ఫ్యాక్టరీకి విద్యుచ్ఛక్తి సరఫరా (పార్ట్ సప్లయి) నిస్తున్నారు. తయబడింది. పరిశ్రమ పట్టణంలోని జాల్ చెక్స్ నూనె శుద్ధి కర్మాగారాలకు, కృష్ణా సిమ్మెంట్ ఫ్యాక్టరీ, మాచెర్లలోని సిమ్మెంట్ ఫ్యాక్టరీకి రాష్ట్రం అవసరాలు నిరూపిస్తే వరకు 66 కె వి ఫీడర్ నిర్మాణం, రామగుండం నుంచి వరంగల్ వరకు 66 కె వి లైన్ నిర్మాణం పూర్తి అయి బెల్లంపల్లి బొగ్గు గనులకు విద్యుచ్ఛక్తి (పార్ట్ సప్లయి) అందజేయబడుతున్నది సిరిపూర్ కాగితం మిల్లులకు, మాచెర్లలోని సిమ్మెంటు ఫ్యాక్టరీకి, సిరిపూర్ వద్ద బట్టల మిల్లులకు విద్యుచ్ఛక్తిని విస్తరించ ఏర్పాటు గా చేయబడుతున్నాయి రామగుండం నుంచి హైదరాబాద్ వరకు 1958 అక్టోబర్ 31వ తేదీతో 66 కె వి లైన్ ఏర్పాటు పూర్తి అయి రామగుండం పవర్ స్టేషన్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు 5 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అందజేయటానికి అవకాశం ఏర్పడలేదు.



శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు

పంచిన మొదటి సంవత్సరంలోనే విద్యుచ్ఛక్తి సరఫరా (ఫార్ట్ సప్లయి) విస్తృతం చేయబడింది. మాచ్‌ఖండ్ ప్రాజెక్టు రెండవ దశ పూర్తి కావటంతో పై ఫ్యాక్టరీలన్నిటికీ పూర్తి సప్లయి లభించ జేయబడుతుంది.

తెలంగాణాలో రామగుండం నుంచి

శ్రీ కొండా వెంకట రంగారెడ్డి

ఆర్థికాభివృద్ధి వివిధ ఉన్నత వర్గాలవారన్న లను చూడగోరితే, రాష్ట్రంలో సుమారు 282 సామాజిక విజ్ఞాన కేంద్రాలు పనిచేస్తున్నాయి వీటిలో 180 ప్రథమ శ్రేణి కేంద్రాలు, 45 ద్వితీయ దశ కేంద్రాలు, 34 కమ్యూనిటీ డెవలప్

శ్రీ నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్

మెంటు బాకులు, (4 బహుళార్థ సాధక పాఠశాలలతో సహా) 18 ప్రొజెక్ట్ లెవ్ పవ్ బ్లాకులు, ప్రజల సహకారం నానాటికి పెరిగి ఈ బ్లాకులలో నిర్మాణ కార్యక్రమం అత్యంత వేగంతో సాగుతున్నది ఈ బ్లాకులలో కార్యనిర్వహణకు సంబంధించి ప్రభుత్వం పెట్టుబడులో ప్రజల విరాళం నూటికి 67 వంతుల వరకు పెరిగినది. 1958 మార్చి నెలాఖరు వరకు రూ 2 కోట్ల రూపాయలు విలువ గల పనులు పూర్తి అయినవి. ఈ పనులు ప్రజల విరాళం విలువ 4 18 కోట్ల రూపాయల వరకు ఉన్నట్టు తేలినది. ప్రభుత్వం పెట్టిన ఖర్చు 7 84 కోట్ల రూపాయలు. గ్రామీణ ప్రాంతాలలో పరిపాలనా వికేంద్రీకరణకు సంబంధించి బ

పంజాబ్‌లో జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణ కేంద్రం

9 మంది విద్యార్థులతో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి వర్గం ప్రయాణం

హైదరాబాద్, అక్టోబరు 30

కర్ణాటక్‌లోని బారాదేవిలో నవంబర్ 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగనున్న అంతర్ రాష్ట్ర జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణ శిబిరంలో పాల్గొనే మిత్రం ఆంధ్రప్రదేశ్ లోని మూడు పాఠశాలలను భారత రెడ్ క్రాస్ సమాజం ఎంపికచేసుకున్నది.

హైదరాబాద్ కాప్టెన్‌మండిలోని ఆంధ్రా విద్యాలయం, విశాఖపట్నంలోని క్వీన్ మేరీ ప్రత్యుత్థాన పాఠశాల, కర్నూలులోని పెంట్‌లాండ్ బాలికల ఉన్నత పాఠశాలలు యీ సందర్భంలో ఎన్నుకోబడినవి. ఒక్కొక్క పాఠశాలనుంచి ముగ్గురు జూనియర్లు ఒక సలహాదారు పంపబడతారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే పాఠశాల విద్యార్థులందరికీ అంధ్రవిద్యాలయ ఉన్నతపాఠశాలకు చెందిన శ్రీ వి. హెచ్. భాస్కరరావు గారు బాధ్యత వహిస్తారు. ఈదళం నవంబరు 2వ తేదీన గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వెడుతుంది. 1958 అక్టోబరునెలలో డార్జిలింగ్ వద్ద ఉన్న మిర్షాగ్‌లో యిటువంటి సమావేశమే ఒకటి జరిగింది. ఆ సమావేశానికి 6 గురు జూనియర్లను తీసుకుని నిజాం రాజాదు వెస్లీహైస్కూల్‌కు చెందిన శ్రీ ఎస్. ఎస్. శివారి వెళ్ళారు. ఆ సమావేశం అక్టోబరు 14వ తేదీ నుంచి 28వ తేదీవరకు జరిగింది. ఆ విద్యార్థులంతా రెండుమూడు రోజులలో తిరిగివస్తుంది.

ఆక్టాయ్ పన్ను రేట్లు

ప్రభుత్వం వివరణ

హైదరాబాదు, అక్టోబర్ 30

హైదరాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ చట్టంలోని 328 వ సెక్షన్ ప్రకారం ఇంట నగరాలలోకి వచ్చే సరుకుల మీద కార్పొరేషన్లు ఆక్టాయ్ పన్ను విధించవచ్చునని ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలుపుతున్నది. ఢిల్లీ పూనా, అహమ్మదాబాదు, నాగపూర్, అమృతసర్, మొదలగు నగరాల్లో కూడా యీ పన్ను అమల్లో వున్నది అక్కడ అనేక రకాల వస్త్రాల మీదనూ, ఉన్ని మొదలగు వస్త్రపరికరాల మీదనూ పన్ను వేస్తారు. కాగా ఇంట నగరాల్లో వస్త్రాలు మొదలగు వాటి మీద యీ పన్ను విధించబడును.

ఈ పన్ను ఇంట నగరాల ఆదాయపు వనరులలో చాలా ప్రధానమయినది పెరుగుతున్న ప్రజల అవసరాలను తీర్చాలంటే కార్పొరేషన్లు తమ ఆదాయవనరులను అభివృద్ధి చేసుకోక తప్పదు వస్తుతంగా వస్తువుల మీదనే పన్నువిధిస్తున్నారు. దీనిని మార్చి సుమారు 16 వస్తువులు చేరునట్లుగా కొత్త షెడ్యూల్ తయారు చేయాలని కార్పొరేషన్లు కొంతకాలం నుండి ఆలోచిస్తున్నవి.

ఈ కొత్త షెడ్యూలు అప్పుడే తయారు చేసినారు ప్రభుత్వానికి కలవలేదు. కాని కొన్ని వర్తక సంఘాలు అప్పుడే యీ షెడ్యూలు ప్రభుత్వానికి చేరినట్లు భావించి ఆమోదించవలదని మాట్లాడుతూ కొన్ని సూచనలు విజ్ఞప్తులు పంపుకుంటున్నాయి. నిర్ణయించిన మాట్లాడగా, అసలు యింకా షెడ్యూలు కూడా అందని వస్తువులమీద ఆక్టాయ్ పన్ను విధించవచ్చునని ప్రభుత్వం ఆక్టాయ్ పన్ను విధింపును గురించి పరిశీలించటానికి పన్నువిధించే వస్తువులను రేట్లను కార్పొరేషన్లు వద్ద నుండి చేరి దాని పరిశీలించేస్తుంది. ప్రభుత్వం అందలి అభిప్రాయాలను కర్థిగా పరిశీలించగలదు.

ఆక్టాయ్ షెడ్యూలును సూర్యరంతకు అప్పుడే ఆమోదించవలదని మాట్లాడగానీ, గరిష్ఠ పరిమితి పన్ను సూచిస్తూ విజ్ఞప్తులు పంపుకుంటున్నాయి. నిర్ణయించిన మాట్లాడగానీ, అసలు యింకా షెడ్యూలు కూడా అందని వస్తువులమీద ఆక్టాయ్ పన్ను వేయబడుతుందని భావించరాదు. తీర్మానించిన విధింపును గురించి పరిశీలించటానికి అవకాశమే ఉండదు షెడ్యూలు కార్పొరేషన్లు వద్దకు చేరినట్లే.

అస్సాంలో నూనె శుద్ధి కర్మాగారం స్థాపన

ఇండియాకు రుమేనియా నిపుణుల ప్రయాణం

బెల్గ్రేడ్, అక్టోబరు 31

అస్సాం రాష్ట్రంలో ఒక మోడల్ నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్మించటంలో తోడ్పడటానికి గాను రుమేనియా ఇండియాకు కొంత మంది నిపుణులను పంపిస్తుంటే నేడిక్కడ వార్తలు ఒక వార్తను ప్రచురించినవి.

ఉభయ దేశాల మధ్య ఇటీవల జరిగిన ఒడంబడికను పురస్కరించుకొని ఈ నూనె శుద్ధి కర్మాగారం నిర్మించబడుతున్నది. ఈ కర్మాగారంలో ఏటా 5,000 టన్నుల నూనె ఉత్పత్తి జరుగుతుంది. కర్మాగారానికి కావలసిన యంత్ర సామగ్రిని అందజేయటమే గాకుండా, రుమేనియా నిపుణులు ఇండియాలో పెట్రోలుపరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన పథకాల నిర్వాహణలో తోడ్పడతారు.

అస్సాం నూనె శుద్ధి కర్మాగార నిర్మాణానికి అంచనా వేసిన ఖర్చు 9 కోట్ల రూపాయలు.

ఆల్జీరియా తిరుగుబాటు దారుల నిరాహారదీక్ష

పారిస్ జైలులో

పారిస్, అక్టోబర్ 29

ఖైదీలుగా ఉంటున్న ఆరుగురు ప్రముఖ ఆల్జీరియన్ తిరుగుబాటు దారులు నేటి రాత్రి నుంచి ఇక్కడ నిరాహారదీక్ష ప్రారంభించారు.

జైలు అధికారుల వార్తల ప్రకారం ప్రస్తుతం ఆల్జీరియర్స్‌లో ఖైదీగా ఉంటున్న రాబాడటాట్ అనే తిరుగుబాటుదారు తనని పారిస్ జైలుకు మార్చటానికి అభ్యంతరం తెల్పటంతో ఈ నిరాహార దీక్ష వారంభమైనట్లు తోస్తున్నది.

దీక్షసాగిస్తున్న వారిలో ఆల్జీరియా తిరుగుబాటు ఉద్యమానికి లోగడ సారథ్యం వహించిన చెన్ బెల్లాకూడా ఆయన కూడా ఉన్నాడు. చెన్ బెల్లాను, అతని అనుచరులను 1956 లో వారు ఎక్కి వెళుతున్న విమానాన్ని. ట్యూనిస్‌లో గాక ఆల్జీరియర్స్ విమానాశ్రయంలో ఆపించి-ఫ్రెంచి అధికారులు అరెస్టు చేశారు తర్వాత వారిని పారిస్‌కు తరలి చేయటం జరిగినది.

తూనాలు, కొలతల శాఖ

హైదరాబాద్, అక్టోబరు 29

ఆంధ్ర ప్రాంతంలో తూనాలు, కొలతలకు సంబంధించిన పరిపాలనా నిర్వహణ బాధ్యత రెవిన్యూ బోర్డుకు ఉండేది. 1958 అక్టోబరు ఒకటవ తేదీ నుంచి దీనిని పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు తూనాలు, కొలతలు శాఖ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన్నివ్వడమైంది.



ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం కొద్ది మార్పులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నమైనది.

రంజిత్ సింగ్ ధరించిన ఖడ్గం

అమృతసర్, అక్టోబర్ 31

19 వ శతాబ్దిలో పంజాబును పరిపాలించిన సిక్కు ప్రభువు రాజా రంజిత్ సింగ్ ఖడ్గం ఈ రోజున అమృతసర్‌లోని సువర్ణ దేవాలయానికి బహూకరించబడినది.

ఒక సిక్కు గృహస్థుని ఇంట్లో చాలా వాళ్ళుగా ఉంటున్న ఈ ఖడ్గాన్ని పదకు కటుంబీకులు ఈ రోజున శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘాధ్యక్షులైన జాతా సింగ్‌కు బహూకరించారు. సువర్ణ దేవాలయానికి సంబంధించిన మ్యూజియమ్‌లో ఇకనుంచి దానిని ప్రదర్శిస్తారు.

అసియాలో దూరవేధి స్థావరాలు

అమెరికన్ ప్రతినిధి వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 29

ఆయా దేశాలకు చెందిన ప్రభుత్వాల కోరికలేకుండా ఆసియాలో 'దూరవేధి స్థావరాలను' నెలకొల్పేటట్టు అమెరికా ప్రభుత్వానికి లేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ అన్నాడు.

ప్రభుత్వ అనుమతిలేకుండా ఫిలిప్పీన్స్‌లో దూరవేధి స్థావరాన్ని నెలకొల్పరాదని అమెరికా ప్రభుత్వాన్ని కోరనున్నట్టుగా ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి ఇటీవలఅన్నట్టు ప్రకటించబడిన వార్తలపై వ్యాఖ్యానించవలసినదిగా విలేకరులు కోరినప్పుడు విదేశాంగ మంత్రి పైలభిప్రాయాన్ని వెల్లడించారు.

హైదరాబాద్, అక్టోబరు 30

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా నవంబరు 1వ తేదీ సా. 4.20 గంటలకు గోల్కొండ మైదాన్ స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీ జరుగుతుంది. పోలీసు జట్టు, హైదరాబాద్ ఫుట్‌బాల్ సంఘం జట్టూ యీ పోటీలో పాల్గొంటాయి.

హెచ్చు ఫలసాయాన్ని సాధించటంలో ఆంధ్రప్రదేశ్‌కు అమెరికన్ నిపుణుల చేయూత

ఆంధ్రప్రదేశ్ వ్యావసాయకరాష్ట్రం ప్రజల జీవనరంగంలో వ్యవసాయం ముఖ్యభూమిక నిర్వహిస్తున్నది. ఆంధ్ర ధాన్యాగారాలు రాష్ట్రప్రజల అవసరాలు పూర్తిగా తీర్చటమే గాక ధరుగు పొయగు తరుగురాష్ట్రాలు వాటిఆహారలోటును భర్తీచేసుకోవటంలోకూడా ఎంతో తోడ్పడుతున్నవి.

వ్యవసాయ సంపదగల ప్రదేశంలో పండించబడిన పద్ధతులు, ఎరువులు యాంత్రీకరణ పద్ధతులు అభివృద్ధిపరచటానికి నిరంతరకృషి సాగిస్తుంటే తప్ప అవసరమున్న నీటివనరులన్నిటిని వినియోగపరచుకో గలిగినట్టయితేనూ ప్రదేశాన్ని ఎంతయినా అభివృద్ధి పరిచివేయవచ్చును. నిత్యకల్యాణం పచ్చతోరణంగా, పాడిపంటలతో, సిరి సంపదలతో వర్ధిల్లచేయవచ్చును.

భారత ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల్లో కూడినదే. వ్యవసాయాభివృద్ధి తర్వాతనే మరేదైనా. ఈ అభివృద్ధి ఒక క్రమపద్ధతిలో సాధించటానికి తొలి పంచవర్ష ప్రణాళిక లక్ష్యం అయింది.

అభివృద్ధికి అద్భుతమైన ఆధారాలు (సమాచార సంపదలు) ఉండి, సమగ్రమైన అభివృద్ధి కృషి జరపటానికి కావలసిన సాంకేతిక నైపుణ్యమూ, ముడి పదార్థాలూ మాత్రం లోపించిన అటు దేశాలనుంచి ఇటు ఉండే అవసరాల వంటివే 1952 లో భారత దేశానికి కూడా ఉండేవి.

తొలి పంచవర్ష ప్రణాళిక 1952 లో పాంథమైంది ఇండియా. అమెరికా, దేశాల మధ్య సాంకేతిక సహకారానికి ఒక ఒడంబడిక మీద ఆ సంవత్సరమే సంతకాలు జరిగినవి. భారత దేశ అభివృద్ధి స్థానపురోగమించడం ఆరంభించిన సంవత్సరం అది. దేశవ్యాప్తంగా అభివృద్ధికి తొలి పంచవర్ష ప్రణాళిక లక్ష్యం. కాగా సాంకేతిక సహకారం ఒప్పందం పరంగా కొంత సాంకేతిక తోడ్పాటు ప్రణాళిక అమలులో అవసరమైన కొన్ని సరకులు లభించినవి.

భారత దేశంలో వీలైనంత శీఘ్రగతిని వ్యవసాయోత్పత్తి పెంపొందించటానికి ఎరువులను దిగుమతి చేసుకోటం, ముఖ్యంగా అల్యూమినియం సల్ఫేట్ ఎరువు-ముఖ్యావసరమని 1952 లో అంగీకరించారు.

ఎరువుల దిగుమతి కార్యక్రమాలు సరంగా 1953, 1954 సంవత్సరాలలో 2,16,000 టన్నుల ఎరువులు భారత దేశానికి లభించినవి 1954 లో కాగా సరకం ఎరువులను భారత దేశ పరిస్థితులకు పనికి వచ్చేదీ లేదు పరీక్షించటానికి 5,000 టన్నులు యూరియా (కొత్తరకం ఎరువు), మరి 5,000 టన్నులు అమ్మోనియం సల్ఫేట్-నైట్రేట్ (మరొక రకం ఎరువు) దిగుమతి జరిగింది.

భారతదేశం సువిశాలమైనది, భూములలో ఎన్నో రకాలు ఉన్నవి. కనుక ఏ భూములకు ఏ రకం ఎరువులు వేయటం నాణ్యం, ఏ నేలలో ఏ పంటలు వేస్తే ఎక్కువ ఫలసాయం లభిస్తుంది ఫలానా పరిస్థితులలో ఏమి జరుగుతుంది అనే అంశాలపై శాస్త్రీయమైన పరిశోధనలు చేసే ముందు ఇంకా ఎంతో తెలుసుకోవలసి ఉంటుంది.

ఈ పరిశీలన జరిపే నిమిత్తమై కాకినాడ (గుంటూరు జిల్లా)లో ఒకటి హైదరాబాదులో ఒకటి మొత్తం రెండు సూపార్ రిఫినరీ కాలాలు (శుద్ధీకరణశాలలు) కొల్పి ఇడికవి వీటికి శాస్త్రవేత్తలు అమెరికా సాంకేతిక సహకార సంస్థ (యు. ఎస్. టి. సి. ఎం.) ఇచ్చింది.

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో గ్రామ సేవక (విలేజ్ లెవెల్ వర్కరు) శిక్షణ గరపటంలో వ్యవసాయ విస్తరణ కృషికి పెద్దపీట ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది. ఈ శాఖ వ్యవసాయాధికారులు అధునాతన కృషి పద్ధతులు, అనుభవమూ గురించి తెలుపుతుంటుంది.

ఈ శిక్షణ కార్యక్రమంలో తోడ్పడటానికై ఆంధ్రప్రదేశ్‌లో 6 శిక్షణ కేంద్రాలలో రెండు సంవత్సరాలపాటు సలహాలు ఇచ్చే నిమిత్తం అనుభవజ్ఞులైన వ్యవసాయ శాస్త్ర నిపుణులోకరిని సి ఎం. అమెరికా నుంచి పంపించింది. పాల్ పింక్ హెచ్ మామక్ అనే ఈ నిపుణుడు నేర్పిన శిక్షణ పద్ధతి చాలా ఉపయోగకరమైనది. ఈ పద్ధతిలో శిక్షణ పొందే వారు గ్రామీణులకు వారి సమస్యలలో తోడ్పడగలగాలంటే వ్యవసాయ సమస్యలను ఎన్నుకు, ఎట్లా వినియోగించుకోవలసింది నేర్చుకోవాలి. ఈ పరిజ్ఞానం అనేది నిజమైన స్వానుభవం నుంచి రావాలి" ఇట్లా జరగటానికి, శ్రీ మామక్ ఈ ప్రణాళిక శిక్షణ కేంద్రంలోనూ ప్రయోగపూర్వకంగా స్థానిక పంటలు పండించటానికి, ఎరువులు వినియోగించి, ఫలితం చూడటానికి, ఆ ఎరువులు వేయకుండా పండిన పంటలకూ మధ్య ఉండే వ్యత్యాసాన్ని ప్రత్యక్షంగా చూడటానికి వీలుగా కొన్ని ఏర్పాట్లు చేశారు.

వ్యవసాయ పరిశోధనలలోనూ, వ్యవసాయ విద్యా బోధనా రంగంలోనూ అవసరమైన సాంకేతికుల, వ్యవసాయ రంగం వాయకుల కొరత తీర్చటానికి వీరికి శిక్షణ గరపుతున్నారు.

ఇందు నిమిత్తమై కాన్సాస్ (అమెరికా) స్టేట్ కళాశాలకు చెందిన కొందరు అధ్యాపకులను ఆంధ్రప్రదేశ్‌లోనూ, పరిసర రాష్ట్రాలలోనూ రెండు సంవత్సరాల పాటు పని చేయటానికి టి. సి. ఎం. తన విశ్వవిద్యాలయాల కాంట్రాక్టుల కార్యక్రమం వరంగా పంపింది.

ఈ బృందం నాయకుడు డాక్టర్ జియో ఏ. ఫిషింగ్ (ఫల పుష్పశాస్త్ర నిపుణుడు), డాక్టర్ రాయ్ ఎల్. జ్ఞానావూ (అగ్రోనమిస్టు, భూసార, ఎరువుల వినియోగ విషయాల నిపుణుడు)-వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖవారితో కలసి హైదరాబాదులో పని చేస్తున్నారు. ఈ బృందంలోని మరొక సభ్యుడు ప్రొఫెసర్ గ్లెన్ ఎం. బ్యూసెట్ ఉస్మానియా వ్యవసాయ కళాశాల (హైదరాబాదు) లో అధ్యాపకులుగా ఉంటున్నారు.

ఈ బృందం సభ్యులు తమ వ్యవసాయానుభవాలను ఇక్కడివారికి తెలియపరచటమే గాక విదేశాలలో శిక్షణ పొందటానికి ఇక్కడి వ్యవసాయ శాస్త్ర విద్యార్థులను ఎంపిక చేయటం ఇక్కడ చాలా అవసరమైన శాస్త్ర సంబంధాలు, సామగ్రి సేకరించటం వంటివి కూడా చేస్తారు.

అమెరికా సాంకేతిక సహకార సంస్థ ఆంధ్రప్రదేశ్ తన సహకారం నెరపుతున్న మరొక ప్రయోజకరమైన రంగం నాగార్జునసాగరం ఆనకట్ట నిర్మాణ ప్రదేశం వద్ద నిర్వహించబడుతున్న సాంకేతిక శిక్షణ.

కృష్ణానది మీద నిర్మించబడ్డ సమీపాన్న నున్న 4-7 అడుగులఎత్తు ఉండాలనే ఈ ఆనకట్ట ఆంధ్రప్రదేశ్‌కు జీవధారగా, ఇది పూర్తయినప్పుడు దీని నుండి 84,00,000 ఎకరాల పొలం సాగవుతుందని అంచనా. దీని వద్ద నిర్మించే హైడ్రో-విద్యుచ్ఛక్తి యంత్రం ద్వారా 75,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు.

ఆనకట్టల నిర్మాణ నిలయంలో ఉపయోగించే పెద్ద బోబెల్ యంత్రాలను, బుల్‌డోజర్లను నిర్వహించే శిక్షణ పొందిన వారి అవసరం భారత దేశంలో హెచ్చుగా ఉన్నది. ఈ కొరత తీర్చటానికి, అంశే భూమిని బద్దలు గొట్టే ఈ పెద్ద పెద్ద ఆధునిక యంత్రాలు నడపటం, వాటి మరమ్మతులు చేయటంలో శిక్షణ గరపటంలో తోడ్పడటానికి టి.సి.ఎం. తో భారత దేశం ఒక ఒప్పందం చేసుకొన్నది.

ఈ ఒప్పందం వరంగా నాగార్జున సాగరం వద్ద ప్రస్తుతం రెండు శిక్షణ కేంద్రాలు సర్వహిం చబడుతున్నవి. వీటిని 4,60,000 డాలర్ల విలువగల భూమి ప్రత్యేకం. తదితర అవసర యంత్రాలుకూడా లభించినవి ఇటువంటి శిక్షణ కేంద్రం మరొకటి దానిని రాజస్థాన్‌లో కోట అనేచోట ఛాంబల్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేశారు.

ఈ కేంద్రాలను ఏర్పాటుచేసి, నిర్వహించటానికై మొదటి సంవత్సరంలో టి.సి.ఎం. ఇద్దరు అమెరికన్ నిపుణులను వినియోగించింది. కె.బి. ప్రాబెల్, ఎస్.వి బంధర్ అనే వారిద్దరు గాక ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో భారీ యంత్రాల విషయంలో శిక్షణ సలహాదారుగా ఛార్లెస్ హెచ్. నాల్ అనే ఆయన వచ్చారు. ఈయన నాగార్జున సాగరం కేంద్రాలలో రెండు సంవత్సరాలు పాటు ఉంటారు.

బాల నవోదయ సంస్థ, మహిళా హాస్పిటల్ సంక్షేమ సంస్థవారు కలసి అక్టోబర్ 28 వ తేదీన సాలార్ టాకీస్‌లో ఏర్పాటు చేసిన "శ్యామా" అనే నాటకం ప్రదర్శనాన్ని ప్రధాని నెహ్రూ చూడటానికి వెళ్ళినప్పుడు తీసిన చిత్రం

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

ప్రవేశిక పరీక్ష ఫలితాలు

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారు గత ఆగస్టులో జరిపిన ప్రవేశిక పరీక్షలో ఈ దిగువ పేర్కొనబడిన అభ్యర్థులు కృతార్థులైనారు;

ప్రథమ శ్రేణి

8492 8501 8672 8988 9029

ద్వితీయ శ్రేణి

4490 94 - 99

4505 06 12 - 15 19 22 - 24 28 - 32 34 - 41 44 48 50 63 65 - 67 70 73 75 - 78 82 - 87 89 91 - 93 98

4601 05 08 09 12 13 16 - 18 20 - 25 29 - 33 43 - 45 49 51 55 56 62 - 64 66 - 69 71 77 81 82 89 90 93 95 97 99

4700 01 04 - 06 08 11 14 - 16 18 22 24 37 - 39 41 46 49 50 52 61 66 68 - 70 75 77 - 79 84 85 89 91 - 93 97

4803 - 05 07 10 12 22 25 26 28 31 34 35 37 38 40 51 60 64 65 72 74 - 76 79 85 93 99

4900 05 07 - 09 11 - 14 16 - 18 20 24 27 - 29 31 32 36 39 41 48 62 70 73 77 - 79 83 86 88 92 95 96 99

5000 - 02 06 - 08 13 20 22 - 24 26 28 31 - 33 38 - 40 42 45 46 49 50 55 - 57 59 - 64 69 72 - 75 77 78 82 - 86 88 89 91 93 95 98 99

5100 - 03 05 07 11 12 15 18 20 21 23 27 29 - 39 42 44 45 47 53 55 58 59 62 - 64 66 68 72 73 75 76 87 88 94 95

5201 04 - 07 10 13 14 17 21 24 29 30 34 36 38 41 - 45 47 48 56 62 64 65 68 69 72 74 75 77 80 81 89 91 97

5300 - 02 06 12 15 21 25 36 37 40 45 50 52 53 57 59 63 64 69 71 72 78 81 88 90 93 95 97 99

5400 18 22 23 26 27 35 38 40 41 45 - 47 55 68 74 76 79 81 82 84 85 87 92 95 99

5501 02 04 - 07 09 11 - 22 24 26 - 34 37 40 - 42 45 - 52 55 57 61 62 69 75 77 8 82 84 85 87 89 90 95 9 99

5600 01 09 11 22 - 24 2 31 33 36 - 40 43 - 46 52 - 54 56 57 60 69 70 73 74 77 79 80 82 84 86 87 91 95 - 97 99

5705 10 - 12 14 15 18 22 2 26 27 29 30 37 38 40 41 44 - 48 50 52 58 59 64 - 66 68 - 70 74 76 77 79 - 81 86 87 89 - 91 93 97

5808 09 12 14 15 22 23 27 29 - 31 33 - 35 37 39 42 - 44 46 - 51 54 55 59 - 61 63 66 74 - 77 82 84 - 86 88 89 91 - 95 98 99

5905 - 07 11 13 - 23 26 27 29 33 41 - 43 46 47 49 51 52 54 68 72 - 76 85 87 88 91 92 95 97 - 99

6000 - 03 05 07 10 13 14 16 20 29 - 31 33 34 39 43 45 - 51 53 58 64 - 66 70 71 74 - 76 78 81 83 85 86 88 90 - 94 97 98

6100 01 04 - 11 14 15 17 19 20 22 23 25 - 27 30 - 32 34 35 38 40 - 43 45 48 - 51 53 - 56 58 60 - 63 65 - 67 70 72 73 75 83 85 - 87 89 - 93 95 96 98 99

6200 01 03 06 07 09 - 14 16 - 22 27 30 32 34 37 43 48 49 51 55 - 57 59 62 63 66 - 69 71 73 75 76 82 - 86 88 - 92 94 97 - 99

6300 - 05 09 - 13 16 17 19 21 23 - 27 29 30 32 - 34 37 41 - 47 50 - 57 60 - 63 65 - 68 74 76 77 81 82 84 90 91 93 94 99

6401 - 08 10 12 14 15 19 20 23 24 27 - 29 31 39 - 41 43 47 - 50 52 53 55 58 60 - 62 65 68 - 70 72 75 83 87 93 94 97 - 99

6500 04 09 - 11 18 - 20 25 26 32 33 35 38 41 50 - 54 56 - 62 66 67 69 71 75 76 82 84 86 94 96

6600 04 05 10 11 20 21 24 34 36 39 42 44 51 56 59 64 75 - 79 81 - 84 86 89 92 - 95 98

6702 05 08 12 15 16 18 - 26 28 32 - 40 43 45 50 51 54 - 56 58 60 62 64 65 68 70 72 73 77 78 80 - 82 89 90 92 93 98

6801 03 04 06 - 08 16 18 22 - 26 28 - 31 34 - 39 45 47 50 57 61 64 68 69 73 - 75 77 84 86 87 89 90

6904 06 07 09 10 13 - 15 17 - 22 24 25 27 - 29 31 33 - 35 42 45 46 52 62 - 64 66 69 74 75 77 83 86 87 94 95 97 98

7000 - 04 06 08 09 17 21 - 24 29 31 - 33 35 38 40 41 43 - 45 49 53 56 - 58 61 63 - 65 67 - 69 78 82 88 92 93 95 96 98

7102 03 05 07 08 11 15 20 - 23 29 - 33 35 - 37 39 40 42 - 46 48 - 55 58 63 64 67 69 - 74 76 - 78 84 87 89 - 95

7202 04 - 06 10 11 13 14 17 18 20 22 23 26 27 31 - 34 36 37 39 - 41 43 47 51 - 57 59 60 62 - 64 66 70 - 74 76 84 85 89 92 - 97 99

7300 03 04 05 09 10 16 19 - 21 28 31 - 34 36 38 - 42 44 46 - 48 51 - 56 58 63 64 67 68 71 74 - 76 78 81 82 89 91 92 96 - 99

7400 01 04 05 08 09 11 3 - 15 17 - 19 22 26 30 34 - 39 43 44 46 - 50 52 53 56 57 9 63 - 65 67 - 69 78 83 85 7 90 91 96 99

7500 03 - 05 07 - 09 12 - 4 17 22 25 27 - 30 36 - 38 40 - 42 44 46 - 49 53 56 7 59 60 63 - 66 68 - 70 73 5 77 79 81 83 84 86 - 89 2 - 95 99

7601 03 - 05 07 08 10 12 3 15 18 20 - 25 27 28 31 35 38 - 40 43 44 46 - 49 51 3 54 56 59 61 62 74 77 0 86 87 89 91 92

7700 08 10 15 19 22 27 36 48 51 53 56 - 59 62 63 7 70 71 73 74 79 83 84 7 - 92 94 - 96 98 99

7800 01 04 05 07 08 11 - 13 27 29 32 33 39 44 46 49 51 52 54 - 56 58 61 62 54 - 71 74 79 84 85 89 96

7900 03 04 07 - 13 16 18 21 23 27 30 32 33 37 40 17 - 50 54 55 61 64 66 68 59 71 72 75 76 78 81 83 35 86 89 91 93 94 99

8001 03 - 05 07 14 15 19 21 - 23 26 27 29 31 33 35 37 40 - 42 45 46 48 49 52 55 58 0 65 - 68 71 78 81 82 84 87 8 96 - 99

8104 - 06 08 11 12 14 - 16 20 27 35 38 43 49 54 56 63 65 69 71 74 79 87 89 92 96 98

8205 07 14 16 19 25 26 28 38 46 - 48 50 - 52 55 57 58 61 - 65 67 68 71 - 73 80 82 85 - 87 92 96

8302 04 07 10 15 - 22 24 26 27 31 32 37 41 43 47 48 51 56 57 59 60 62 - 64 71 74 78 79 83 89 90 93 95 98 99

8401 02 11 13 - 17 20 - 23 25 - 27 30 32 35 36 38 39 42 43 48 51 52 54 - 58 60 1 65 66 70 - 72 76 84 - 91 94 97 - 99

8500 04 - 06 08 09 11 16 17 26 32 35 44 48 51 54 56 - 58 61 63 66 68 69 72 - 74 76 77 82 - 85 87 90 91 93 96 98

8602 - 08 10 11 14 16 20 - 24 27 28 34 37 - 42 54 55 61 62 66 71 73 82 86 90 92 96 98

8700 03 04 08 14 16 17 21 23 25 27 32 - 36 45 - 56 58 60 66 67 70 71 74 75 78 80 83 87 88 90 94 96 - 99

8800 - 02 06 - 08 12 20 21 23 26 36 39 41 42 46 49 - 53 56 - 60 62 - 65 67 69 71 76 - 83 86 - 89 91 93 96 99

8900 01 05 07 08 11 13 - 15 17 - 19 21 - 23 26 28 30 32 33 36 38 40 41 45 49 54 58 - 60 64 66 70 73 75 - 78

(మిగతా 4వ పేజీలో)

క్షేమరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
ధాయసేట, మద్రాసు-14.
-:ఆంధ్ర ప్రదేశ్‌కు ఏజంట్లు:-
సీతారాం జనరల్ స్టోర్స్ ఏజన్సీస్,
విజయవాడ - సికింద్రాబాదు

సుఖాంత చలన చిత్రము

దగ్గు తక్షణం ఆగిపోయింది
నా దగ్గు చాలా ఎక్కువైంది. మరణించేద ననుకొన్నాను. సరియైన పనిచేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పెట్టెకోసం నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను నవ్వరించు చుండగా, నా దగ్గు మాయమై పోయింది.
24 గంటలలో అందరి శిక్షణకర అవధులు క్రమంగ్నిటిని ధ్వంసపర్చినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌ను ఎల్లప్పుడూ దగ్గకుండుకుంటున్నాను
పెప్స్
గొంతు మరియు గుండె బిళ్లలు
దగ్గులు, రొమ్ము వదిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు.
మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.
సి. ఇ. పుల్‌టోర్ (ఇండియా) ప్రైవేట్ లి.
సోల్ ఏజంట్లు: కాదా & కో
86, వైనియప్ప వాయక్ వీధి,
మద్రాసు-3

రైతు సోదరుల కొత్త మంత్రి అవసరము!
పశువుల అంగడిని ప్రోత్సహించండి!!
ప్రతి ఆదివారం రోజున
పశువుల అంగడి
ఈ అంగడి ప్రతి ఆదివారము నర్సంపేటలో (ఖమ్మం జిల్లా పురుషోత్తపురం రోడ్డు) పి డబ్ల్యు.డి. ఆఫీసుకు తూర్పున ఉన్న స్థలములో జరుగును.
అవసరమగువారు అన్ని వస్తువులను కొనుటకు, అమ్ముటకు ఇందు సౌకర్యము కల్పించినాము. కాబట్టి మీరు యీ అంగడిలో పాల్గొని, జయప్రదముగా కొనసాగునట్లు చేయగలరని ఆశించుచున్నాము.
గ్రామ పంచాయితీ కమిటీ చౌక నర్సంపేట, తా॥ పాకాల.

ప్రకటన
ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతంలోని పారిశ్రామిక సహకార సంఘాల నుండియు, జిల్లా వారుగావుండి అర్హులైన కళాకారుల నుండియు సహాయక గ్రాంటులకొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తు ఫారములు, సహాయక గ్రాంటు మంజూరు చేయుటకు గల షరతులు, నిబంధనల వివరాలు, ఆయా జిల్లాలకు సంబంధించిన పరిశ్రమలు, వాణిజ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టరు వద్దనుండి పొందవచ్చును. ఆసక్తిగల కళాకారులు తత్సంబంధిత కార్యాలయాధికారి వద్దనుండి, పరిశ్రమలో సామర్థ్యం, సహాయక గ్రాంటులు అర్హత సూచిస్తూ సర్టిఫికెట్ పొందిన దరఖాస్తులతో పాటు పంపవలెను. పైన పేర్కొన్న అధికారులకు పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు 26-11-58 న గానీ తత్పూర్వంగానీ, అందునట్లు పంపుకోవలెను.
సం. ఆర్. వి. రావ్,
పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టరు తరపున

దేశ స్వరూపాన్నే మార్చివేసే ఆనకట్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ప్రముఖుల అభిప్రాయాలు

విజయపురి, అక్టోబర్ 27

భారత ప్రభుత్వ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల్ బృందం వారాంతపు రజా ఎస్.వి. గడ్గిల్ నేతృత్వంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు తనిఖీ చేశారు. ఈ బృందంలోని ఇతర సభ్యులు సర్వశ్రీ, పసి మైత్రా, బి. ఎన్. నాగ్, ఎమ్. పి. మిశ్రా, సి., లాల్ సింగ్, బాలేపండి బోర్కర్ గారలు శ్రీ గాడ్గిల్‌తో ఉన్నారు.

నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు అడ్మినిస్ట్రేటరు శ్రీ ఎస్. చక్రపాణి గారున్నూ, నాగార్జున సాగర్ డామ్ చీఫ్ ఇంజనీరు సర్వశ్రీ ఎఫ్ అలీ నాగార్జున సాగర్ కాల్వల చీఫ్ ఇంజనీరు శ్రీ నరసింహారావ్ గారలున్నూ గాడ్గిల్ గారికిస్తి, బృందంలోని ఇతర సభ్యులకున్నూ స్వాగతం చెప్పి పని సాగుతున్న ప్రదేశాలన్నింటిని వారికి చూపారు.

దేశ స్వరూపాన్ని మార్చివేసే ఆనకట్ట

యూనియన్ ప్రభుత్వ వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణప్ప గారు, మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వశ్రీ వీరన్నగౌడ్ కార్యదర్శి పాటిల్ సమేతంగా అక్టోబరు 26 వ తేదీన నాగార్జున సాగర్ ప్రాజెక్టును దర్శించారు.

ప్రాజెక్టు ప్రజాసంబంధాల ఆఫీసరు శ్రీ రామారావుగారు డామ్ ప్రాంతంలో పని జరుగుతున్న ప్రదేశాలన్నిటినీ వారికి చూపారు.

ప్రహ్మాండమైన ఈ డాంను చూచి శ్రీ కృష్ణప్పగారు పరమానందభరితులైనారు. ఈ డాం నిర్మాణం శీఘ్రంగా జరుగుతున్నందుకు సంతృప్తి వెల్లడించారు. పూర్తి యైనప్పుడు ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు దేశ స్వరూపాన్నే మార్చివేస్తుందనీ, ఆహారోత్పత్తిని విశేషంగా హెచ్చించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మాత్రమేగాక ఇతర ప్రాంతాల లక్షోపలక్షల ప్రజలకు అన్నం పెడుతుందనీ శ్రీ కృష్ణప్పగారు అన్నారు.

ఈ డామ్ మూలకంగా యేర్పడే 110 చదరపు మైళ్ళ సరస్సు, శ్రీశైలం వరకు విస్తరించే ఈ సరస్సు భారీ పర్యటన చేపట్టడానికి అత్యుత్తమమైన ప్రదేశంగా ఉంటుందని గూడా శ్రీ కృష్ణప్పగారు అన్నారు.

అక్టోబర్ 27వ తేదీన ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారు ఆంధ్ర రాష్ట్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మీనువల్ హక్ చౌదరి గారితో సహా నాగార్జునసాగర్ ప్రాజెక్టును వీక్షించారు.

ప్రహ్మాండమైన ఈ డామ్ నిర్మాణ కార్యకలాపాలు శీఘ్రగతిని సాగుతున్నందుకు ఈ మహోన్నతులు గూడా సంతృప్తిని వెల్లడించారు. ఈ 'సాగరం'వల్ల దేశం ధనధాన్య సంపన్నమైన దేశంగా మారుతుంది. కేవలము స్థానిక ప్రజలకు మాత్రమేగాక ఇతర రాష్ట్రాలకు, అస్సామ్ వంటి దూరప్రదేశాలకు కూడా దీనివల్ల లాభం కలుగుతుంది అని ఆయన అన్నారు.

తెలంగాణా ఎమ్.ఇ.డి.ల కోర్కెలు

విద్యాశాఖ కార్యదర్శికి విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 30

ఎగువ సభ సభ్యుడు శ్రీ కళోజీ నారాయణ రావుగారి నాయకత్వాన ఒక రాయబార వర్గం, విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకొని తెలంగాణా ప్రాంతంలో ఎమ్ ఇ.డి ఉపాధ్యాయుల కష్టాలు, సమస్యలు వివరించి వారికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది.

తగిన అర్హతలు లేనివారిని ఇటీవల ప్రభుత్వ బి.ఇ.డి. ట్రైనింగ్ కాలేజీలో గజిటెడ్ ఉద్యోగాలకు నియమించారనీ, ఇలా చేయడం ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛార్టరుకు విరుద్ధమనీ విజ్ఞాపన పత్రం తెలిపింది. ఎమ్ ఇ డి ఉపాధ్యాయులను పరిశోధన కార్యక్రమాల్లో నియమించాలనీ, విశ్వవిద్యాలయ ఉద్యోగాలలో ఎమ్.ఇ.డి.లకు ఉన్నత గ్రేడు ఇవ్వాలనీ విజ్ఞాపన పత్రం కోరింది.

భారత్ స్కౌట్లు జాతీయ కౌన్సిల్

సికింద్రాబాద్, అక్టోబరు 29

భారత్ స్కౌట్లు, గైడ్ల జాతీయ కౌన్సిల్ నవంబరు 1, 2 తేదీలలో కీస్ హైస్కూలు ఉన్నత పాఠశాలలో జరుగుతుంది. నవంబరు 3వ తేదీన అధ్యక్షునికి జాతీయ కౌన్సిల్ సభ్యులకు విజ్ఞాన యాత్ర యేర్పాటు చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ వ్యవస్థీకరణ జరిగిన తరువాత ఆంధ్ర ప్రదేశ్ భారత స్కౌట్లు గైడ్ల సంఘం పూర్తిగా వ్యవస్థీకరించబడింది. ఈ ఉద్యమ ప్రయోజనాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు కేటాయించింది. రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో శిబిరాలను నిర్మించడానికి 1,20,000 రూపాయలు విడుదల చేసింది.

ఉద్యమాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి జాతీయ కౌన్సిల్ మార్గాలు ఆలోచిస్తుంది.



వినోబా అంబర్ చరఖా విద్యాలయం

శ్రీ జగ్‌జీవన్ రామ్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 30

ఈ నెల 27వ తేదీన కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం ఫతేదర్వాజాలో వినోబా అంబర్ చరఖా విద్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

జండా వందనం జరిగిన తర్వాత శ్రీ జగ్‌జీవన్ రాం అంబర్ చరఖాలపై నూలు వడకడం కార్యక్రమాన్ని వీక్షించారు.

స్త్రీలకు జీవనోపాధి కల్పించటంలో అంబర్ చరఖా ఎంతైనా తోడ్పడగలదని విద్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో శ్రీ జగ్‌జీవన్ రాం అన్నారు.

సభకు పార్లమెంట్ సభ్యుడు శ్రీ శంకర్ దేవ్ అధ్యక్షత వహించారు.

అంబర్ చరఖా విద్యాలయాన్ని స్థాపించటంలో శ్రీ గుప్తాగారు ప్రముఖ పాత్ర వహించారు.

రాష్ట్ర ఆర్య సమాజంలో కలతలు

అంత మొందించడానికి నిర్ణయం

సికింద్రాబాద్, అక్టోబర్ 29

రాష్ట్ర ఆర్యప్రతినిధిసభ అధ్యక్ష, కార్యదర్శులూ, ప్రముఖసభ్యులు గత రాత్రి అవసరసభ జరిపారు. పండిత వినాయకరావ్ విద్యాలంకార్ అధ్యక్షత వహించారు. సంస్థలోని కక్షలను అంతమొందించడానికి చర్యలు తీసుకోవాలని సభవారు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

ఆర్యసమాజ నాయకులకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని గూర్చి సభవారు విచారణచేసి ఒకవర్గం వారు ప్రారంభించిన దుష్ప్రచారాన్ని అణచివేయాలనే నిర్ణయానికి వచ్చారు.

కొంతకాలంగా కొంతమందివ్యక్తులు రాజకీయ పార్టీల ప్రోత్సాహంపై సంస్థను వశపరుచుకోవాలనే ఉద్దేశంతో ఆర్యసమాజ నాయకత్వానికి వ్యతిరేకంగా కరపత్రాలు పంచుతున్నారని అంటున్నారు. రాష్ట్రప్రతినిధిసభ కార్యదర్శి పండిత నరేంద్రజీనిగూడా వారు దూషిస్తున్నారు. ఇందువల్ల కార్యదర్శిత్వానికి రాజీనామాయిచ్చే ఉద్దేశాన్ని శ్రీ నరేంద్రజీ వెలిబుచ్చారు.

ఆంధ్రసమాజ ఉద్యమానికి జీవగడ్డయైన శ్రీ నరేంద్రజీని ఈవిధంగా దూషిస్తడం అన్యాయమని సభవారు భావించారు. శ్రీ నరేంద్రజీ నాయకత్వం కింద పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో దాదాపు 290 ఆర్యసమాజాలు స్థాపించబడినవి నగరంలో ఈ సమాజం కేశవ్ మెమోరియల్ స్కూలును నడుపుతున్నది. ఈ పాఠశాలలో 1,500 పిల్లలు చదువుకొంటున్నారు. తెలుగు, హిందీలోగూడా బోధన జరుగుతున్నది. ఆర్యసమాజ అధ్యక్షుడు ఘటకేశ్వర్‌లో ఒక కన్యాపాఠశాల. గురుకులంచే నిర్వహించబడుతున్నది.

వినియోగ ధరల సూచీ సంఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 30

1958 సెప్టెంబరు నెలలో కార్మిక వర్గాల వినియోగ ధరల సూచీ సంఖ్యలు హైదరాబాద్‌లో 194పద్ద వరకు పెరిగి 211 వద్ద స్థిరంగా వున్నవి. విశాఖపట్నం కేంద్రంలో 214 నుండి 211వరకు తగ్గినవి.

అగ్ని ప్రమాద నివారణ సప్తాహం:

అణుయుద్ధం సంభవిస్తే.....

అణుబాంబు పేలినప్పుడు బ్రహ్మాండమైన శక్తి ఉత్పన్నమై వేడిమి వాయు తరంగాలు, రేడియో ధార్మిక శక్తుల ద్వారా మనుష్యుల అస్తులకు అపారమైన నష్టం కలిగిస్తున్నది. వేడిమి, వాయు తరంగాలవల్ల కలిగే ప్రమాదాలు లోగడ యుద్ధాలలో మనకు అనుభవమే. రేడియో ధార్మిక శక్తి మాత్రం అణ్వస్త్రాలనుండే ఉద్భవిస్తుంది.

అణుబాంబు పేలినప్పుడు విపరీతమైన ఉష్ణంతో కూడిన ఉష్ణ తరంగం అన్ని దిశలలోనూ సరళరేఖలలో సెకండుకు 186,000 మైళ్ళ వేగంతో ప్రసారమౌతుంది. బాంబు వేసిన చోటినుంచి 5మైళ్ళ దూరం లోపల ఉన్న మనిషికి కూడా శరీరానికి వేడి తగుల్తుంది.

ఇక, సాధారణరకం బాంబు - 20 వేల టన్నులటి ఎస్. టి. పడినచోటు నుంచి 2-1/2 మైళ్ళ దూరంలోపల ఉన్న వారికి శరీరం కాలుతుంది. బాంబు పడిన చోటుకు ఎంత దగ్గరగా ఉంటే ప్రాణాపాయం అంత ఎక్కువ దీనికి అరమైలు దూరంలోగలవారు ఇతర కారణాల మాట అటుంచివేస్తే కాలడం వల్ల తప్పక మరణిస్తారు. ఒక మైలు దూరంలో ఉన్నవారికి ఒళ్ళు పొక్కడం, రెండున్నర మైళ్ళలోపు వారి ఒళ్లు ఒరసిపోవడం సంభవిస్తాయి.

జపానులో అణ్వస్త్రప్రయోగాల ఫలితంగా ఉత్పన్నమైన ఉష్ణ ప్రసారం అతి తీవ్రంగా ఉన్నందువల్ల సాధారణ పరిస్థితులలో వేడెక్కని ఇళ్ళ కప్పులపై ఉండే పెంకులు, వల్లరాతి కట్టడాలు శాంతీకుట సహితం, ఎర్రబడిపోయాయి

ఇవి బాంబు పడినచోటుకు అరమైలు నుంచి ఒక మైలు దూరంలో ఉన్నాయి లహిరంగంగా వున్న యిట్టి వస్తువులకు యీ విధంగా నిప్పు అంటుకొన్నా, వేడిమిలో హెచ్చు భాగం చుట్టుప్రక్కల ఉన్న గాలిలో లీనమైపోతుంది కాబట్టి అవి మంటలు మండుతూ వుండడం జరుగు. హిరోషిమా నాగసాకీలలో అణువు బాంబు పేలినప్పుడు, ఇక్కడి ప్రధాన అగ్నిమండల ప్రాంతం 1 1/4 మైళ్ళ వ్యాసార్థం మేరకు పరిమితమై ఉన్నా, రెండు మైళ్ళ దూరంలో ఉన్న ప్రాంతాలలో కూడా చెదురుగా మంటలు లేచాయి. బాంబు పడిన చోటుకు సమీపంలోని అనేక శాంతీకుట భవనాలు వాయుతరంగాల ప్రమాదాన్ని తట్టుకొన్నా, ఉష్ణ తరంగాలవల్ల అంతకు ముందే ప్రారంభమైన మంటలవల్ల దగ్ధమైపోయాయి,

అణుబాంబు వల్ల కలిగే అగ్ని ప్రమాద నష్టం చేసిన కాలంలో మధ్యాహ్నం సమయంలోను సాయం వేళలందూ, చెమ్మ తక్కువగా ఉన్నయితరకాలాల్లోనూ అత్యధికంగా ఉంటుంది వస్తువులకు చెమ్మ తగ్గినప్పుడు దీగ్గకాలం ఉండే మంటలు సంభవించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. వాయు తరంగాల వల్ల కలిగే మధ్యరకం అగ్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి ఇళ్ళలో అగ్నిప్రమాదాలు జరగడం, గాస్ గొట్టాలు విరగడంవల్ల, విద్యుచ్ఛక్తి తీగలలోని లోపాలవల్ల ప్రమాదాలు జరిగి ఇళ్ళు నాశనమై పోవటం కద్దు. స్టోవులను మూసివేయడం లాంటి సులభ మయిన జాగ్రతలు తీసుకుంటే యీ విధంగా కలిగే ప్రమాదాన్ని తొలగించవచ్చును ఉష్ణ ప్రసారం నేరుగా సంభవించే అగ్ని ప్రమాదాలవల్ల కలిగే నష్టం కంటే మధ్య రకం ప్రమాదాలు కలిగించేనష్టం తక్కువని పరిశోధనలవల్ల తేలింది.

దావానలం

దావానలం యొక్క ముఖ్య విశేషం ఏమిటంటే మంటలు మండుతున్నప్పుడు గాలి విపరీతమైన వేగంతో వీచినంటలు మరింత విజృంభిస్తాయి. ఈ గాలులు యింత వేగంతో ఆ లోపలకు రావడంవల్ల మంటలు బయటికివ్యాపించకుండా నిరోధించడం జరుగుతుంది. కాని అగ్నిమండల ప్రాంతంలో ఉన్న యావత్తూ నాశనమౌతుంది. ఇందువల్ల సంభవించే నష్టాలు పెరుగుతాయి. ఇది సంభవించడం సంభవించక పోవడం బాంబు పడే ప్రాంతాన్నిబట్టి ఉంటుంది. అగ్ని తేలికగా అంటుకునే వస్తువులు ఎక్కువగల ఎత్తు భవనాలు ఒకదానిపైన ఒకటి అతి దగ్గరగా వుంటే యీ

రచన:-

శ్రీ ఆర్. యస్. గుప్తా

నేషనల్ ఫైర్ సర్వీసు కాలేజి.

(డిప్యూటీ కమాండెంటు, నాగపూరు)

ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

వాయు తరంగాలు

అర మైలు వ్యాసార్థం లోపు ప్రాంతం పూర్తిగా నాశన మౌతుంది, ఈ దూరం లోపలగా ఉక్కు ఫ్రేములు గల భవనాలు గూడా కూలిపోతాయి అర మైలునుంచి ముప్పావుమైలువ్యాసార్థం లోపు ఇళ్ళను వడగొట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. అదయినా అయితే, అగ్ని వ్యాపించ కుండా కట్టు దిట్టాలు చేస్తేనే ముప్పాతిక నుంచి ఒకటి, ముప్పాతిక మైలు వ్యాసార్థం లోపల కొద్ది పాటి బాగులు చేసి వాటిలో నీరు నింపవచ్చు. రెండు మైళ్ళు దాటితే మంటలు సంభవమనే చెప్పాలి బాంబు పడిన చోటు నుంచి అరమైలు మొదలు 2 మైళ్ళ లోపు ప్రాంతాన్ని కేయీ ప్రమాదం పరిమితమై ఉన్నది. ప్రమాద ప్రాంతం యొక్క విస్తీర్ణం బాంబు యొక్క శక్తిని బట్టి పెరుగుతూ ఉంటుంది.

భవనాలు యీ తీవ్ర వాయు తరంగాల ప్రమాదాన్ని తట్టుకోవడ మనేది ఆ భవనాల సామర్థ్యం, వాటి ఆకారం వెలుపలి గోడలపై ఒత్తిడిని తగ్గించటానికి కిటికీలు, ద్వారాల సంఖ్యలు మున్నగువాటిపై ఆధారపడి ఉంటుంది ఉక్కు చట్రాలు విస్తారంగా ఉండి, శాంతీకుటలో నిర్మించిన భవనాలు బాగా గట్టిగా ఉంటాయి. తేలిక రకం చట్రాలు కలిగి పొడుగాటి కర్రలు గల పెద్దవంటి నిర్మాణాలు అతి బలహీనమైనవి

బాగా నునుపు చేసిన ప్రదేశాలపై పడిన ఉష్ణ ప్రసారంలో కూటికి 5 నుంచి 10 వంతులవరకు పీల్చుకుంటాయి. అందువల్ల ఎక్కువ ప్రమాదం వుండదు, దురదృష్టవశాత్తూ నిప్పు తేలికగా అంటుకొనే వస్తువులలో ఎక్కువ భాగం ఉష్ణ ప్రసారాలను బాగా పీల్చుకుంటాయి ఏ వస్తువుపైన అయినా పడే ఉష్ణ ప్రసారం వల్ల అది వేడి ఎక్కుతుంది దాని కాపరమం 500 డిగ్రీల సెంటిగ్రేడు దాటితే అది మంటలు మండుతుంది.

అగ్ని నిరోధక చర్యలు

అణుబాంబు పేలుడు ఫలితంగా సంభవించే మంటలన్నింటినీ నిరోధించడం సాధ్యం కాదు అయితే ఆ అగ్ని ప్రమాదాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించడానికి కృషి చేయాలి. బాంబు పడ్డ చోటునుంచి అరమైలు వ్యాసార్థంలోపల ఉన్న భవనాలు దాదాపుగా పూర్తిగా కూలిపోతాయి. ఆ భవనాలకాలూకు కలప మొదలైనవి నెత్తలో కలిసి పోతాయి. అందువల్ల అక్కడ పెద్ద మంటలు ప్రజ్వరిల్లే అవకాశం లేదు. ఆ చోటు నుంచి 2 మైళ్ళ దూరం లోవున్న ప్రతి వస్తువులు మండిపోతాయి.

ఈ అగ్నిని నివారించడానికి రెండు రకాల నిరోధక చర్యలున్నాయి. వస్త్రాలు, కాగితాల వంటి త్వరగా నిప్పంటుకునే వస్తువులను ఉష్ణ ప్రసారపు పరిధి నుంచి తొలగించడం లేక ఆ ప్రసారం వాటికి సోకకుండా నిరోధించడం మొదటి రకం. చర్యల కిందకి వస్తాయి ఆ వస్తువులు త్వరగా నిప్పంటుకోకుండా తగిన రక్షణ కల్పించడం రెండవది:

భవనాల వెలుపల భాగాల నుంచే మంటలు ప్రారంభం కావడం జరగదు, గుమ్మాలు; కిటికీలు తాత్కాలికంగా నిప్పు అంటుకున్నా అందువల్ల మంటలు నిరంతరంగా కొనసాగవు. ఇండ్లలోపల ఉండే వస్తువుల నుంచే ఎక్కువ ప్రమాదం ఉన్నది. కిటికీల ద్వారా వచ్చే ఉష్ణ ప్రసారం వల్ల మంటలు సంభవిస్తాయి.

ముందు జాగ్రత్తలు

త్వరగా నిప్పు అంటుకునే వస్తువులను దిగ్విమాద మండలం వెలుపల ఉంచడం మొట్ట మొదటి రక్షణ చర్య. కిటికీలకు అడ్డంగా మండని వస్తువులతో కూడిన ఒక బోర్డును పెట్టి గదిలోకి వచ్చే ఉష్ణ ప్రసారాన్ని నిరోధించాలి, ఈ ప్రసారం లోపలకు రాకుండా శాశ్వతమైన రక్షణ కల్పించడం మంచిది, గాజుపైన తెల్ల రంగు తైలం వేసి ఉపయోగిస్తే మరీ మేలు, బోరిక్ పొడి ప్రదేశంలో ముంచిన తెరలు కూడా యిందుకు ఉపయోగిస్తాయి.

అణుబాంబు పేలుడు ఫలితంగా ఉత్పన్నమయ్యే ఉష్ణ తరంగాల వల్ల, రేడియో ధార్మిక శక్తి వల్ల, వాయు తరంగాల వల్ల, మామూలు మంటల వల్ల అనేక నష్టాలు సంభవిస్తున్నాయి వీటిలో రేడియో ధార్మిక శక్తి వల్ల, వాయు తరంగాల వల్ల కలిగే నష్టాలు చాలా ప్రమాదకర మైనవి. రేడియో ధార్మిక శక్తివల్ల అగోచరమైన గామా కిరణాలు ఉత్పన్నమై భవనాలు నాశనం కావడం, మానవ శరీరాలలో జీవకణాలు నశించి మానవుడు మరణించడం జరుగుతున్నది,

గామా కిరణాల నుంచి రక్షించుకోడానికి తగిన దుస్తులను యింత వరకు కనుగొన లేదు. అందువల్ల సంప్రదాయసిద్ధమైన పద్ధతులలో మనము నివసించే ఇళ్ళను తగిన రక్షణ కల్పించి యీ ప్రమాదాన్ని కొంత వరకూ తొలగించుకోవచ్చు. బాంబు పడిన చోటునుంచి అరమైలు దూరంలోపల రక్షణ లేకుండా ఉన్న వారు మరణిస్తారు ముప్పావు మైలు దూరంలో ఉన్న వారిలో సగం మంది మరణిస్తారు ఈ దూరాన్ని దాటితే గామా కిరణాల శక్తితగ్గుతుంది: కాబట్టి మరణాలసంఖ్య తక్కువగా ఉంటుంది. ఒకటిన్నర మైలు లోపు ఉన్న వారికి వెంట్రుకలు పూడిపోవడం జరుగుతుంది.

అనేక అంతస్తులు గల గట్టి భవనాలు ఒంటి అంతస్తు యిళ్లకంటే ఎక్కువ రక్షణ యిస్తాయి. కింది అంతస్తులో ఒక గదిని రక్షణ గదిగా చేసుకోవాలి: కిటికీలను ఇసుక బస్తాలతో నింపాలి. నేలపై గోడలపై మట్టికుప్పలు పోయాలి. పియానోలు, పుస్తకాల షెల్ఫుల వంటివిలోపల గోడల పక్కన పెట్టాలి.

అణ్యుద్ధం వల్ల కలిగే మంటలు, వాయు తరంగాల వల్ల కలిగే మరణాలు, ఆస్తుల నష్టం ఎంతగా ఉంటుందో పై విషయాల వల్ల తెలుస్తున్నది. ప్రమాద మండలంలోని వారు అదృష్టవశాత్తు బతికి బయట పడినా క్రమంగా వారి జీవనశక్తులు క్షీణించి పోయి కాన్సరువంటి వ్యాధులతో మరణిస్తారు. ఈ దుష్ఫలితాలను ముందు తరం వారు కూడా తప్పించుకోలేరు.

కాగితం పులి

అమెరికాను గురించి చౌ ఎన్‌లై వ్యాఖ్య

హాంగ్ కాంగ్, అక్టోబర్ 29

చైనా ప్రధాని చౌ ఎన్‌లై అమెరికను ఈ రోజున కాగితపు పులితో పోలినట్టు నవచైనా వార్తా సంస్థ తెల్పింది.

కొరియా యుద్ధంలో పాల్గొని వచ్చిన వలంటీర్ల గౌరవార్థం ఏర్పాటు చేయబడిన ఒక సభలో సంగ్రహిస్తున్న చైనా ప్రధాని ఇలా అన్నారట:

"అమెరికన్ సామ్రాజ్య వాదం ప్రపంచ ప్రజలకు గడ్డిపరకలు అయినప్పటికీ, కొరియన్, చైనీస్ ప్రజలు సాధించిన గొప్ప విజయాలను బట్టిచూస్తే అమెరికా ఒక కాగితపు పులి అని రుజువైనది."

"అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా" జరుగుతున్న పోరాటం ఇంకా ముగియలేదని ఆయన అన్నారు. "సామ్రాజ్యవాదులు ఇంకా తిలిపి చేష్టలు చేస్తూనే ఉన్నారు. మన ఉద్యమం సాగుతూనే ఉండాలి."

అమెరికన్ సేనలు దక్షిణ కొరియాలోను, ఫార్మోజాలోను ఉండటాన్ని కొరియన్, చైనీస్ ప్రజలు ఎన్నటికీ సహించరని ఆయన అన్నారు.

లేదు. ఆ చోటు నుంచి 2 మైళ్ళ దూరంలోవున్న ప్రతి వస్తువులు మండిపోతాయి.

ఈ అగ్నిని నివారించడానికి రెండు రకాల నిరోధక చర్యలున్నాయి. వస్త్రాలు, కాగితాల వంటి త్వరగా నిప్పంటుకునే వస్తువులను ఉష్ణ ప్రసారపు పరిధి నుంచి తొలగించడం లేక ఆ ప్రసారం వాటికి సోకకుండా నిరోధించడం మొదటి రకం. చర్యల కిందకి వస్తాయి ఆ వస్తువులు త్వరగా నిప్పంటుకోకుండా తగిన రక్షణ కల్పించడం రెండవది:

భవనాల వెలుపల భాగాల నుంచే మంటలు ప్రారంభం కావడం జరగదు, గుమ్మాలు; కిటికీలు తాత్కాలికంగా నిప్పు అంటుకున్నా అందువల్ల మంటలు నిరంతరంగా కొనసాగవు. ఇండ్లలోపల ఉండే వస్తువుల నుంచే ఎక్కువ ప్రమాదం ఉన్నది. కిటికీల ద్వారా వచ్చే ఉష్ణ ప్రసారం వల్ల మంటలు సంభవిస్తాయి.

ముందు జాగ్రత్తలు

త్వరగా నిప్పు అంటుకునే వస్తువులను దిగ్విమాద మండలం వెలుపల ఉంచడం మొట్ట మొదటి రక్షణ చర్య. కిటికీలకు అడ్డంగా మండని వస్తువులతో కూడిన ఒక బోర్డును పెట్టి గదిలోకి వచ్చే ఉష్ణ ప్రసారాన్ని నిరోధించాలి, ఈ ప్రసారం లోపలకు రాకుండా శాశ్వతమైన రక్షణ కల్పించడం మంచిది, గాజుపైన తెల్ల రంగు తైలం వేసి ఉపయోగిస్తే మరీ మేలు, బోరిక్ పొడి ప్రదేశంలో ముంచిన తెరలు కూడా యిందుకు ఉపయోగిస్తాయి.

అణుబాంబు పేలుడు ఫలితంగా ఉత్పన్నమయ్యే ఉష్ణ తరంగాల వల్ల, రేడియో ధార్మిక శక్తి వల్ల, వాయు తరంగాల వల్ల, మామూలు మంటల వల్ల అనేక నష్టాలు సంభవిస్తున్నాయి వీటిలో రేడియో ధార్మిక శక్తి వల్ల, వాయు తరంగాల వల్ల కలిగే నష్టాలు చాలా ప్రమాదకర మైనవి. రేడియో ధార్మిక శక్తివల్ల అగోచరమైన గామా కిరణాలు ఉత్పన్నమై భవనాలు నాశనం కావడం, మానవ శరీరాలలో జీవకణాలు నశించి మానవుడు మరణించడం జరుగుతున్నది,

గామా కిరణాల నుంచి రక్షించుకోడానికి తగిన దుస్తులను యింత వరకు కనుగొన లేదు. అందువల్ల సంప్రదాయసిద్ధమైన పద్ధతులలో మనము నివసించే ఇళ్ళను తగిన రక్షణ కల్పించి యీ ప్రమాదాన్ని కొంత వరకూ తొలగించుకోవచ్చు. బాంబు పడిన చోటునుంచి అరమైలు దూరంలోపల రక్షణ లేకుండా ఉన్న వారు మరణిస్తారు ముప్పావు మైలు దూరంలో ఉన్న వారిలో సగం మంది మరణిస్తారు ఈ దూరాన్ని దాటితే గామా కిరణాల శక్తితగ్గుతుంది: కాబట్టి మరణాలసంఖ్య తక్కువగా ఉంటుంది. ఒకటిన్నర మైలు లోపు ఉన్న వారికి వెంట్రుకలు పూడిపోవడం జరుగుతుంది.

అనేక అంతస్తులు గల గట్టి భవనాలు ఒంటి అంతస్తు యిళ్లకంటే ఎక్కువ రక్షణ యిస్తాయి. కింది అంతస్తులో ఒక గదిని రక్షణ గదిగా చేసుకోవాలి: కిటికీలను ఇసుక బస్తాలతో నింపాలి. నేలపై గోడలపై మట్టికుప్పలు పోయాలి. పియానోలు, పుస్తకాల షెల్ఫుల వంటివిలోపల గోడల పక్కన పెట్టాలి.

అణ్యుద్ధం వల్ల కలిగే మంటలు, వాయు తరంగాల వల్ల కలిగే మరణాలు, ఆస్తుల నష్టం ఎంతగా ఉంటుందో పై విషయాల వల్ల తెలుస్తున్నది. ప్రమాద మండలంలోని వారు అదృష్టవశాత్తు బతికి బయట పడినా క్రమంగా వారి జీవనశక్తులు క్షీణించి పోయి కాన్సరువంటి వ్యాధులతో మరణిస్తారు. ఈ దుష్ఫలితాలను ముందు తరం వారు కూడా తప్పించుకోలేరు.

సిగరెట్టుపీకల వల్ల సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు

పొగతాగేటప్పుడు అలవాటు యీ నాటిది కాదు మన పూర్వీకులుగూడ ధూమపానంచేసే వారనడానికి సదర్శనాలు చాలానేవున్నాయి. కానయితే, పూర్వకాలంలో పొగతాగే వారి సంఖ్య నూటికీ, కోటికీ ఒకరూ దేవారేమో కాని, సిగరెట్టూ, అగ్గిపుల్లలూ రాకతో, వారిసంఖ్య లక్షలూ, కోట్లుగా పెరిగిపోయింది. సర్వసాధారణంగా అగ్నిప్రమాదాలకు యీ రెండే కారణం

రచన:

శ్రీ రాజ్‌బహాదుర్, నేషనల్ ఫైర్ సర్వీసు కాలేజి నాగపూరు

మూతమని వివిధ అగ్నిమాపక దళాలకటించాయి

సుమారు 50 శాతానికి పైగా రకరకాల సిగరెట్లతో పరిశోధనలుచేయగా, అసిరెట్లపై కాగితానికి సీమసున్నపుపొడి (అదెసుద్దపొడి) ని చాస్తారని తేలింది ఈపొడిని రాయడంవల్ల ఆకాగితంమీద చిన్న చిన్న రంధ్రాలు యేర్పడతాయి ఆ రంధ్రాల గుండా ఉమ్మని వెడుతుంది చివరి దాకా సిగరెట్టు కాలుతూ వుండడానికి అదే కారణం,

ఇందుకు సంబంధించి, యీ మధ్య కొంత పరిశోధన జరిగింది. కాల్చి పారవేసిన సిగరెట్టు పొడుగు సగటున దాదాపు ఒక అంగుళం ఉంటున్నదని, కాల్చి పారేసిన మొత్తం సిగరెట్లలో మూడింట 40వంతు భాగం అగ్ని ప్రమాదాలకు దారి తీస్తున్నాయనీ ఆ పరిశోధన సారాంశం,

ఇప్పుడు మరం వాడుకున్న అగ్గిపుల్లను కూడా ఏమీ లేకుండానే ఒక క్షణంలో వెలిగించవచ్చు అది పెద్దమంటతో మండుతుంది. అందువల్ల కన్ను మూసి, కన్ను తెరిచే లోగా సిగరెట్టును ముట్టించవచ్చు. ఆ అగ్గిపుల్లను ఆర్పి మరీ పారవెయ్యాలి లేకపోతే, అది చివరిదాకా మండుతూనే వుంటుంది, నేటి అగ్నిప్రమాదాలకు యిది మరొక కారణం.

ఇదంతా దేనికు చెబుతున్నానంటే, ధూమపానాన్ని నిషేధించాలనడానికి కాదు. ధూమపానానికి అలవాటు పడ్డవారు యీ ప్రమాదాలమగుర్తించి దాటలనడమే సిగరెట్టు పీకను ఆర్పకుండా ఎక్కడో పారవెయ్యడంగానీ లేక అక్కడే పారవెయ్యడంగానీ మంచిదికాదని వేరే చెప్పనక్కరలేదు.

కాలుతూన్న వైపు సిగరెట్టు తాపకమం 800 నుంచి 1200 ఫారెన్ హీట్ డిగ్రీల వరకూ ఉంటుంది. కాగితం 450 డిగ్రీల వేడితో అంటుకుంటే కలప 475 డిగ్రీల వేడితో అంటుకుంటుంది.

ధూమపానంవల్ల సంభవించే అగ్నిప్రమాదాల సంఖ్యను విలైనంత తగ్గించడానికిగాను కింది విధులను పాటించడం మంచిది.

ప్రభుత్వ, పారిశ్రామిక, వాణిజ్య కార్యాలయాలలోనూ, ప్రమాదాలు సంభవించడానికి అస్కారంఉన్నయితర సంస్థలలోనూ పొగతాగేవారు నిషేధిస్తూ కొన్ని ప్రాంతాలను కేటాయించాలి.

ఇళ్ళలోనూ, ఆఫీసులలోనూ, తరతర స్థలాలలోనూ, "యాష్-ట్రే"లను పెట్టుకోవాలి ఇందువల్ల మనసుకు ఆహ్లాదం, పొగతాగితే కారణయేర్పడుతుంది. వాటిలోలేని బూడిదనూ మూతగల "యాష్-ట్రే" లోని బూడిదను యెక్కడో పారవేసేసరికి, అందులోనే కొన్నిగంటలసేపు వుండడం మంచిది.

బయట, లేదా సినిమాల లోనూ రైలు బళ్ళలోనూ, మోటారు బస్సులలోనూ 'యాష్-ట్రే' లు లేని చోట్ల అగ్గిపుల్లలు వెలిగించినప్పుడు. దానిని ఆర్పిన తరువాతనే పారెయ్యడం ముఖ్యం. అందులోనూ అగ్గిపుల్ల కాల్చిన చోట పూర్తిగా చల్లబడిన తరువాత పారేస్తే మరీ మంచిది.

పొగ త్రాగేటప్పుడు ఎప్పుడూ మెలుకువగానే ఉండాలి పొగ త్రాగుతూ నిద్ర పోయి తమ ప్రాణాలను పోగొట్టుకున్న వారెందరో వున్నారు పొగ త్రాగుతూ నిద్రపోయినప్పుడు సిగరెట్టు పీక బట్టల మీద, పరుపుమీద ఇ

బర్తరఫ్ అయిన ధర్మకర్త రిట్ దరఖాస్తు

రాష్ట్ర హైకోర్టులో కొట్టివేత

హైదరాబాద్, అక్టోబరు 31.

బర్తరఫ్ అయిన ఒక దేవాలయ ధర్మకర్త శ్రీ పి. ఆర్. శ్రీనివాసమూర్తి దాఖలుచేసిన రిట్ దరఖాస్తును రాష్ట్ర హైకోర్టు వేడు ఖర్చులతో కొట్టివేసింది.

ఈయన చిత్తూరుజిల్లాలోని గోనుగూరులో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్తగా ఉండి వేడు హిందూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనరు ఈయనను శాశ్వతాలికంగా బర్తరఫ్ చేశాడు. దేవాలయ ఆస్తికి సంబంధించిన వ్యవహారాలలో పాల్గొన గూడదని ఉత్తరువు చేసి శ్రీ చౌడప్ప అనేయనను ధర్మకర్తగా నియమించాడు. ఈ ఉత్తరువు చెల్లదని, దాన్ని రద్దుచేయాలని శ్రీ పి. ఆర్. శ్రీనివాసమూర్తి హైకోర్టులో రిట్ దరఖాస్తు దాఖలుచేశాడు.

న్యాయమూర్తి రిట్ దరఖాస్తును కొట్టివేస్తూ దరఖాస్తుదారు చేయబడిన ఆరోపణలు విచారణలో ఉన్న సమయంలో ఆయన రిట్ దరఖాస్తు దాఖలుచేశాడనీ, 1956 జులై 19 తేదీనాటికి పదవిని తొలగించారనే విషయాన్ని ఆయన అంగీకరించాడనీ, కనుక తొలగించారనే విషయం 1956 డిసెంబరులో రిట్ దరఖాస్తు దాఖలుచేసిన సమయాన ఆయనకు తెలిసి ఉండరని అన్నారు. ఇట్టి దరఖాస్తును దాఖలు చేసే ధోరణి న్యాయమూర్తి నిరసించారు.

—

యెల్లూరు వరద నివారణ పథకం

రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, అక్టోబర్ 30

తూర్పు గోదావరి జిల్లాలోని యెల్లూరు వరద నివారణ పథకం ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. కోటి రూపాయలు ఖర్చయ్యే ఈ పథకం కేంద్ర నీరు, విద్యుచ్ఛక్తి కమిషన్‌కు సిఫారసు చేయబడుతుంది. ఈ వరద వల్ల పెద్దాపురం, శ్రీకాకుళం తాలూకాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

సంపాదకలేఖలు

రైసుమిల్లర్ల ఒడంబడిక

1958 సెప్టెంబరు 16 వ తేదీ ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లులలో ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకున్నందున మిల్లర్లకు నష్టం వస్తుందని ఆందోళన జరిపి, మిల్లులను మూసివేయటం జరిగినది. తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని మిల్లర్లు నష్టపడకుండా చేసిన సంగతి అందరికీ తెలిసినదే. ఈ నెల 28 వ తేదీన కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌గారితో ఆంధ్రప్రదేశ్ మిల్లర్ల తరపున కొంతమంది మిల్లర్లు హైదరాబాదుకు వెళ్ళి కొన్ని షరతులతో ఒడంబడిక నొకదానిని చేసుకొన్నట్లు ఈ రోజున పత్రికలలో చూసాము. ఈ మిల్లర్లకు అందరికీ చెప్పకుండా స్వలాభాపేక్షకులు శ్రీ ఎ. వి. జెయ్‌కే గారితో బడంబడిక చేసుకున్నట్లు తెలియుచున్నది. ఈ ఒడంబడిక రైసుమిల్లర్ల సందరికి బంధించవ జాలదు. హైదరాబాద్‌కు వెళ్ళిన మిల్లర్ల సంఘాధ్యక్షులు అందరికి నష్టపరిచే పూనుకొనుట గమనించదగిన విషయము. ఆంధ్రప్రదేశ్ లోని మిల్లర్లు తమ ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకున్నందున మిల్లర్లకు నష్టం వస్తుందని ఆందోళన జరిపి, మిల్లులను మూసివేయటం జరిగినది. తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు జోక్యం చేసుకొని మిల్లర్లు నష్టపడకుండా చేసిన సంగతి అందరికీ తెలిసినదే. ఈ నెల 28 వ తేదీన కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌గారితో ఆంధ్రప్రదేశ్ మిల్లర్ల తరపున కొంతమంది మిల్లర్లు హైదరాబాదుకు వెళ్ళి కొన్ని షరతులతో ఒడంబడిక నొకదానిని చేసుకొన్నట్లు ఈ రోజున పత్రికలలో చూసాము. ఈ మిల్లర్లకు అందరికి

ఆంధ్రప్రదేశ్ సాధించిన అభ్యుదయం

(వెనుక పేజీ తరువాయి)

95 కొత్త మిడిల్ స్కూళ్ళు (వాటిలో మూడు ఓరియంటల్ పాఠశాలలు, 117 అదనపు సెక్షన్లు గలవి) స్థాపించ బడ్డాయి. అదనపు సెక్షన్లు తెరువ బడిన ప్రాథమిక పాఠశాలలను అవసరమైన కుర్చీలు, బల్లల బోధనా పరికరాలు సమకూర్చబడ్డాయి. కొత్త ఉపాధ్యాయులు నియమించబడ్డారు, తెలంగాణా ప్రాంతంలో 120 స్కూళ్ళలో ఉన్నత తరగతులు ఏర్పాటుకు 5 తరగతులు (1 2 8 ఫారాలతో సమానం) తెరువబడి అదనంగా 157 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు

మాధ్యమిక విద్య (14 17 సంవత్సరాల వారికి): ఈ వర్గానికి చెందిన విద్యార్థుల సంఖ్యను ఆంధ్రప్రాంతంలో మొదటి ప్రణాళికాంతంనాటికి ఉన్న దశ ఏంచి అంటే 8.8 శాతం నుంచి ద్వితీయ ప్రణాళికాంతం నాటికి 10 2 శాతం వరకు, తెలంగాణాలో 6.5 శాతం నుంచి 7 శాతం వరకు అభివృద్ధి చేయటానికి సంకల్పించబడినది.

దీనికిగాను ఆంధ్ర ప్రాంతంలో 8 ఎయిడెడ్ స్కూళ్ళలోను, 10 ఓరియంటల్ స్కూళ్ళలోను ఉన్నత తరగతులు తెరువబడ్డాయి. రెండవ వాటి అదనపు సెక్షన్ లు ప్రారంభించటంతో పాటు 28 హైస్కూళ్ళు (6 ప్రభుత్వానివి, 17 లోకల్ బోర్డు, ఎయిడెడ్ పాఠశాలలు) ఉన్నత శ్రేణికి మార్చబడ్డాయి. పెంటపాడులో ప్రభుత్వ పోస్ట్-బేసిక్ పాఠశాల ఒకటి స్థాపించబడింది. భవన నిర్మాణం, సామగ్రి ఖర్చులకు సంబంధించి లోకల్ బోర్డు ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంట్లు ఇవ్వబడ్డాయి. తెలంగాణా ప్రాంతంలో 74 పాఠశాలలలో 8, 9, 10 తరగతులు (4,5,6 ఫారాలకు సమానం) తెరువబడ్డాయి. మహబూబాబాద్ లోని ప్రభుత్వోన్నత పాఠశాల బహుళార్థ సాధక పాఠశాలగా మార్చబడింది. అదనపు సెక్షన్లు తెరువ బడిన పాఠశాలలన్నిటిలోను అదనంగా 42 మంది ఉపాధ్యాయులు నియమించ బడ్డారు. 42 ప్రభుత్వ హైస్కూళ్ళకు కుర్చీలు, బల్లలు, పుస్తకాలు సైన్స్ పరికరాలు అందజేయ బడ్డాయి.

సాంఘిక విద్య: ఆంధ్ర ప్రాంతంలో కేంద్ర ఫిలిమ్ గ్రంథాలయానికి శ్రవ్య, దృశ్య, విద్యావిధానానికి సంబంధించిన పరికరాలు అందజేయ బడ్డాయి. జిల్లా, ప్రాంతీయ గ్రంథాలయాలకు గ్రాంట్లు ఇవ్వబడ్డాయి తెలంగాణాలో సాంఘిక విద్యకు సంబంధించి 12 పుస్తకాలు ముద్రించబడ్డాయి. సాంఘిక విద్యా బోధకులు కొందరికి శిక్షణ ఇవ్వబడింది కొన్ని హైస్కూళ్ళలో శ్రవ్య, దృశ్య విద్యా విధానానికి సంబంధించిన పరికరాలు కూడా సమకూర్చ బడ్డాయి

వైద్యం

కర్నూలులో నూతనంగా స్థాపించబడిన వైద్యకళాశాలలోగా అభివృద్ధి అవుతున్నది. ఈ సంవత్సరం కాకినాడలోనూ; వచ్చే సంవత్సరం వరంగల్ లోనూ ప్రయివేటు వైద్యకళాశాలను ప్రారంభించడానికి కృషి జరుగుతున్నది. వైద్య విద్యను బోధిస్తున్న అసుపత్రులు పునర్వ్యవస్థీకరించ బడి భారత మెడికల్ కౌన్సిల్ నిర్వచించిన ప్రమాణాలకు అనుగుణమైనవిగా చేయబడినవి, బోధన సంస్థలన్నీ సవిక పద్ధతులపై అభివృద్ధి చేయబడుతున్నవి పోస్టుగ్రాడ్యుయేట్ విద్యకూ, అండర్ గ్రాడ్యుయేట్ విద్యకూ అవసరమైన అదనపు నిధులు ఈ సంస్థలలో నియమించ బడుతున్నది. భవనాలు నిర్మించబడుతున్నవి. పరికరాలు అమర్చబడుతున్నవి దేశీయ విద్యాభివృద్ధికిగాను ఒక కార్యక్రమం అవలంబించబడుతున్నది, ఆయుర్వేద పరిశోధనకు యూనాని : పరిశోధనకూ నూతన సౌకర్యాలు కల్పించ బడుతున్నవి.

ప్రజారోగ్యం

ప్రజల రోగ నివారణకున్నూ ఆరోగ్య రక్షణకున్నూ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రూ. 154.94 లక్షల ఖర్చుతో 28 ఆరోగ్య పథకాలు చేపట్ట బడినవి. 1956-57, 1957-58 సంవత్సరాలలో ఈ పథకాలకు రూ. 45 28 లక్షలు ఖర్చు అయింది 1958 59లో ప్లాన్లో రంగంలో 32 25 లక్షలు ఖర్చయ్యే 16 పథకాలు మాత్రమే చేర్చబడినవి. తక్కిన పథకాలు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటులో కేటాయించబడిన డబ్బుతో సాగించబడతవి

మలేరియా

ఆంధ్రప్రదేశ్ లో మలేరియా నిర్మూలన సమస్య చాలా ముఖ్యమైన సమస్య. ఈ వ్యాధిని నిర్మూలించడానికి తీవ్రమైన కృషి సాగుతున్నది ప్రస్తుత జాతీయ మలేరియా కంట్రోల్ కార్యక్రమం 70 లక్షల మందిని మాత్రమే ఆ వ్యాధినుండి రక్షించడానికి ఉద్దేశించ బడింది. ఈ కార్యక్రమం వర్తమాన సంవత్సరంలో 3 కోట్ల మందికి రక్షించే మలేరియా నిర్మూలన కార్యక్రమంగా రూపొందించ బడింది, ఈ వ్యాధి నిరోధక కార్యక్రమంలో విశేషం ఇదే. ఈ నిర్మూలన కార్యక్రమం గ్రామీణ మలేరియా బాధలేని ప్రాంతాలలో తన్ని రాష్ట్రంలోని తక్కిన అన్ని ప్రాంతాలలోను దోమలను సంహరించే ఔషధం దట్టంగా చల్లబడుతుంది వర్తమాన సంవత్సరంలో జాతీయ మలేరియా కంట్రోలు కార్యక్రమానికి రూ 12 86 లక్షలు మాత్రమే కేటాయించబడింది. కాని నిర్మూలన కార్యక్రమాన్ని తీవ్రంగా సాగిస్తూ ఉండడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా రూ 9, 0 లక్షలు ఖర్చు తగిలింది. మలేరియా నిర్మూలనకు గాను మొత్తం రూ 21 48 లక్షలు కేటాయించ వలసి వచ్చింది, 3 డి.టి పరికరాలకు గాను రూ 48 17 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వ సహాయం లభిస్తుంది,

ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో 9 మలేరియా నిర్మూలన దళాలు పనిచేస్తున్నవి. సర్కారు జిల్లాలలోనూ, మైదానం ప్రాంతాలతోను మూడుదళాలు, ఒకటి విశాఖ పట్నంలో, రెండవది విజయవాడలో, మూడవది నెల్లూరులో పని చేస్తున్నవి ఏజన్సీ కొండ ప్రాంతాలలో రెండు దళాలు, ఒకటి అరకులోనూ రెండవది దొన్నుగూడెంలోనూ పనిచేస్తున్నవి, ఈ విధంగానే రాయలసీమ జిల్లాలలో అనంతపూరులో ఒకదళం పనిచేస్తున్నది. తెలంగాణా జిల్లాలలో మూడు పనిచేస్తున్నది. ఒక టి ఆదిలాబాద్ లోను, రెండవది నిజామాబాద్ లోను, మూడవది వరంగల్ లో సూ పనిచేస్తున్నవి.

మాన్ బండ్ హైడ్రో ఎలక్ట్రిక్ పాజెక్టువద్ద. గోదావరి ఉత్తర కాలవ ప్రాజెక్టు (కడం) వద్దవాగార్జున సాగర్ ప్రాజెక్టువద్ద హైదరాబాద్ నగరంలో ఇతరమలేరియానిర్మూలన చర్యలుసాగుతున్నవి. వీటితోడు ఆంధ్ర ప్రాంతంలో వివిధ స్థానిక సంస్థలూ, మలేరియా నిర్మూలన చర్యలను, దోమల సంహార చర్యలను, మైలేరియా నివారణ చర్యలను తీసుకొంటూ ఉన్నవి: ఇందుకుగాను వాటికి కొంత గ్రాంటు ఇవ్వబడుతున్నది. ప్రజారోగ్య శాఖ, మలేరియా నిర్మూలన శాఖ శిబ్బంది ఈ చర్యలను అజమాయిషీ చేస్తున్నారు.

కేంద్రమలేరియా పరిశోధన శాల—చిత్రపటస్తు ప్రదర్శనం

రాష్ట్రంలో మలేరియా నిరోధక పథకాలను నిర్వహిస్తున్నవారికి శిక్షణసౌకర్యాలు కల్పించడానికిన్నీ, పరిశోధనకు సౌకర్యాలు కల్పించడానికిన్నీ 1956-57 లో విశాఖపట్నంలో ఒక పరిశోధనాలయం(లాబరేటరీ) స్థాపించబడింది: ఈ పరిశోధనాలయం 1957-58 ప్రారంభంలో హైదరాబాద్ కు తరలించబడింది. ఈ పరిశోధనాలయం పని సాగిస్తున్నది.

బోద వ్యాధి

రాష్ట్రంలో బోదవ్యాధి నివారణ సమస్య మరొక గడ్డు సమస్య. ఈ వ్యాధి నివారణకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక దళం, రెండు కంటోలు దళాలు ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రాపురం తాలూకా మండపేటలో ఒక సంస్థ ఉన్నది. ఇది తాలూకాలోని 8 లక్షల ప్రజలకు, రాజమండ్రి తాలూకాలోని కొంత భాగానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ బహుళ్యానికి చికిత్స చేసే విషయమై పరిశీలన గత సంవత్సరం ఏప్రిల్ లో పూర్తి అయింది. చికిత్సానంతరం చర్యల విషయము, నత్యే విషయమూ ఇప్పుడు పరిశీలన జరుగుతున్నది.

అఖిల భారత సహకార వారోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 30

అఖిలభారత అంతర్జాతీయ సహకార వారోత్సవం నందర్భంగా నవంబరు 1 వ తేదీరాత్రి 9-45 గంటలకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుండి రేడియోనివేదిక ప్రసారమౌతుంది. ఈ నివేదికలో ఇతరాంశాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారశాఖామాత్యులు శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ గారి ప్రసంగ భాగాలు, రాజబహదూర్ అరవముదయ్యంగార్ గారి ప్రసంగభాగాలు ఉంటాయి. ఈ కార్యక్రమం హైదరాబాద్ 'ఎ' 'బి' లు నుండి వినవచ్చు.

పోప్ పట్టాభిషేకం

కాలుకాలనగరం, అక్టోబర్ 29

నూతన పోప్ 29 వ జాన్ పట్టాభిషేకం నవంబర్ 4 వ తేదీనాడు జరుగుతున్నదని ఈ రోజు రాత్రి అధికారంగా ప్రకటించబడినది.

Printed and Published by
Srimati Sita Yudhvir at
'Vir Mila, Press"
Mukarramjahi Road
Hyderabad,
Editor, K. S. Subrahmanyam

విశాలాంధ్రోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన ప్రజానాయకులు

హైదరాబాద్ ముఖ్యమంత్రిగా తక్షణం విశాలాంధ్ర నిర్మాణం జరగాలని ప్రకటించిన శ్రీ బూర్గుల రామకృష్ణరావు

తెలంగాణా ప్రజలను సంఘటిత పరిచి అకుంఠిత దీక్షతో ఉద్యమాన్ని నడిపించిన శ్రీ వల్లూరి బసవరాజు

ఆంధ్ర పాదయాత్రను ప్రదర్శించి, విశాలాంధ్ర నిర్మాణాన్ని వాయిదా వేయటం ప్రమాదకరమని పెర్కొనుచున్న శ్రీ నీలం సంజీవరెడ్డి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా విశాలాంధ్రకోసం తీవ్రంగా కృషిచేసిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు

అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ప్రాధాన్యత

శ్రీ ఆర్థర్ లాల్ వివరణ

ఐక్యరాజ్య సమితి, అక్టోబరు 30

ఐక్యరాజ్య సమితిచేత స్థాపించబడిన అనేక సంస్థలలో అతి ముఖ్యమైనది అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అని శాశ్వత భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ నేడు ఉద్ఘాటించారు.

అందుచేత ఈ సంస్థ నివేదిక పరిశీలనము చర్చనీయాంశం జనవరి నాటికి లోపల చేర్చటానికిముందు సభ్యులకు ఇంకా ఎక్కువ గడువు ఇచ్చి ఉండవలసిం దని ఆయన అన్నారు.

1959 జూలై 15 వ తేదీతో అంతమైన సంవత్సరానికి భద్రతా మండలి అంతర్జాతీయ అణుశక్తి సంస్థల నివేదికలను పరిశీలించటానికి ఈ రోజున జరిగిన జనరల్ అసెంబ్లీ సమావేశంలో శ్రీ ఆర్థర్ లాల్ పైవిధంగా అన్నారు.

ఈ సంస్థ నిర్వహించిన కొన్ని పనులు భారతదేశం ప్రశంసిస్తున్నది అని ఆయన అన్నారు, కాని పరిపాలనాయంత్రాంగాన్ని నిర్మించటంలో ఈ సంస్థ చాలా శక్తిని వినియోగించినప్పటికీ పదవుల పంపిణీ, అందులో ప్రత్యేకించి ఉన్నత పదవుల పంపిణీ విషయంలో బాగా చేయవలసిన మార్పులు చాలా ఉన్నాయని ఆయన అన్నారు.

ఉన్నత శ్రేణికి చెందిన సాధారణ (సాంకేతిక మైనవి, కానివి) మైన పదవులు చాలా ఉన్నాయి. వాటిని కొన్ని దేశాల మధ్య సమానంగా పంచాలని ఆయన అన్నారు.

ఈ సంస్థకు, ఐక్యరాజ్య సమితి మధ్య నున్న సన్నిహిత సంబంధాన్ని గురించి ప్రస్తావించి ఈ సూచనలు త్వరగా అమలుపరచ బడతా యన్న నమ్మకాన్ని ఆయన ప్రకటించారు

ఈ సంస్థకు నిరాయుధీకరణకు సన్నిహిత సంబంధ ముండాలి ఈ సమస్యపై జనరల్ అసెంబ్లీలో కూడా సంస్థ సన్నిహితంగా వ్యవహరిస్తూ ఉండాలి అని ఆయన సూచించారు.

అంతకుముందు భద్రతా మండలి నివేదికను ఆమోదిస్తూ జపాన్, కూయిబా దేశాలు ప్రవేశపెట్టిన ఒక ముసాయిదా తీర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించినది.

గోవధ నిషేధోద్యమం

వరంగల్ లో హర్తాళ్

వరంగల్, అక్టోబరు 31

వరంగల్ లో గోవధ ఇంకా సాగుతున్నందుకు అసమ్మతి తెలపడానికిగాను ఇక్కడ ఈరోజున హర్తాళ్ జరిగింది.

గోవధ నిషేధోద్యమ నాయకుడు శ్రీ రామచంద్రవీర్ నిన్న ఇక్కడికి విచ్చేశారు, పురజనులు ఆయనను ఊరేగించారు, బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ తమ ఉద్యమం జాతీయ ప్రభుత్వానికి వ్యతిరేకమైనదికాదనీ, గోవధను ఆపాలనిమాత్రమే తాము కోరుతున్నామని అన్నారు.

రాజీ తీర్మానానికి రష్యా నిరాకరణ

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై తిరిగి ప్రతిష్టంభన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, అక్టోబరు 30

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఇండియా, యుగోస్లావియా కలిసి ప్రవేశ పెట్టిన రాజీ తీర్మానాన్ని రష్యా ఈ రోజు రాత్రి తోసి వేసినది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిర్వర్తించకుండా, నిర్నిబంధంగా విరమించాలని రష్యన్ లు పట్టు పట్టారని సమావేశం తర్వాత అమెరికా శాశ్వత ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్ తెలియజేశారు, "అది మాకు అంగీకారయోగ్యంగా లేదు. ఇక ముందు కూడా ఉండదు" అని ఆయన అన్నారు.

ఇండియా, యుగోస్లావియా తీర్మానం అణ్వస్త్ర పరీక్షలు వెంటనే విరమించాలని, మూడు అణు రాజ్యాలు కలసి వెంటనే ఒక కంట్రోలు వద్దతిని కనిపెట్టాలని; ఇతర రాజ్యాలు అణ్వస్త్ర పరీక్షలు ప్రారంభించ రాదని, జెనీవా సమావేశం ఫలితాల గురించి అమెరికా, బ్రిటన్, రష్యాలు అవసరమైతే అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి నివేదిక సమర్పించాలని కోరుతున్నది

యేడాదిపాటు అణ్వస్త్ర పరీక్షల విరమణ

ప్రతిపాదనను రష్యా నిరాకరించినట్టు అధికార ప్రకటన

మాస్కో, అక్టోబర్ 30

సంవత్సరంపాటు అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించాలన్న ఆంగ్లో-అమెరికన్ ప్రతిపాదనను రష్యా తోసివేసినట్టు ఈ రోజు రాత్రి విడుదల చేయబడిన ఒక అధికార ప్రకటనలో తెలుపబడింది.

జెనీవాలో రేపటినుంచి ప్రారంభం కానున్న మూడు దేశాల సమావేశం అణ్వస్త్ర పాటవ పరీక్షల శాశ్వత నిషేధానికి దారి తీయగలదనే ఆశాభావం కూడా ఆ ప్రకటనలో వెల్లడించబడింది.

తూర్పు పాకిస్తాన్ నుంచి భారతీయుల బహిష్కరణ

వార్త అబద్ధమని కలకత్తాలో పాక్ డిప్యూటీ హైకమిషన్ ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 30

తూర్పు పాకిస్తాన్ లో పనిచేస్తున్న 200 మంది భారతీయ కార్మికులను బహిష్కరించటానికి సంబంధించి ఈ వారం ఆరంభంలో కొన్ని పత్రికలలో ప్రచురింపబడిన వార్త అబద్ధమని కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ నేడు ప్రకటించారు.

ఇంతకు ముందు ప్రకటించబడిన వార్తలో ఈ భారతీయుల వద్ద పాస్ పోర్టులున్నాయనీ, వీసాల గడువు దాటిపోయినందున వారు గడువు పొడిగింపు కోసం దరఖాస్తులు పెట్టుకొనగా నిరాకరించి, వారిని దేశం నుంచి బహిష్కరించారని తెలుపబడింది.

"నిజమైన పరిస్థితిని" వివరిస్తూ, పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ ఈ రోజున విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విధంగా తెల్పబడినది: ఖుల్నా జిల్లాలోని కొన్ని మిల్లులకు చెందిన కార్మిక కంట్రాక్టర్లు చట్టబద్ధమైన పాస్ పోర్టులు కాని, వీసాలు కాని తీసుకోకుండనే కొందరు భారతీయులను తీసుకొని వచ్చారు, వీరందరూ దొంగతనంగా ఖుల్నాజిల్లాలో ప్రవేశించారు, ఒకసారి తనిఖీ జరిగినప్పుడు ఈ విషయం బయట పడింది. వారందరిపై పాకిస్తాన్ అక్రమ ప్రవేశాల నిరోధక చట్టం కింద కేసులు పెట్టగా 208 మంది తమ నేరాన్ని అంగీకరించారు అందుచేత వారిని విచారించి కోర్టు లేదా వరకు శిక్ష విధించటం జరిగింది. వారు భారతదేశానికి తిరిగి వెళ్ళిపోతామని అన్నారు గనక వారిని సరిహద్దు బయటకు పంపివేయటం జరిగింది వారివద్ద పాస్ పోర్టులాని, వీసాలాని లేనే లేదు; గనక గడువు పొడిగించటమనే ప్రశ్నే రాదు.

స్వదేశానికి తిరిగి వెళ్ళేముందు తమ ఇళ్ళల్లో ఉన్న వస్తువులను, డబ్బును తీసుకోటానికి కూడా వారికి అవకాశమివ్వలేదన్న వార్త నిరాధారమైనదని కూడా డిప్యూటీ హైకమిషన్ ప్రకటించినది.

స్వం తమ స్వాతంత్ర్యాన్ని గూర్చి, ప్రజాస్వామ్యాన్ని గూర్చి ఎక్కువజాగ్రత్తగా ఉండడం అవసరం' అని శ్రీ గోరే అన్నారు.

మునగాల పరగణా పరిపాలన

నల్గొండ జిల్లాకు అప్పగించబడాలని మంత్రి శ్రీ సంజీవయ్య సూచన

హైదరాబాద్, అక్టోబర్ 31

మునగాల పరగణా పరిపాలన రిక్యా కృష్ణా జిల్లాకు చెందినదైనప్పటికీ, నల్గొండ జిల్లా మధ్యస్థంగా ఉన్న కారణాన ధానని నల్గొండ జిల్లాలో చేర్చటం మంచిదని స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ విలేఖరులతో అన్నారు

మునగాల పరగణాలో 40 గ్రామాలున్నాయి.

ఇటీవల తాను మునగాల పరగణాలో పర్యటన చేస్తున్నపుడు తన గ్రామాలు నిర్లక్ష్యం చేయబడుతున్నట్టు అక్కడి ప్రజలు చెప్పారనీ, పరగణా గ్రామాలను నల్గొండ జిల్లాకు బదిలీ చేయటంవల్ల వారి అభీష్టం నెరవేరగలదనీ ఆయన అన్నారు నల్గొండ జిల్లాలోని ఏడు తాలూకాలలో 45 గ్రామాలు పర్యటించి శ్రీ సంజీవయ్య 120 మైళ్ళు పాదయాత్ర చేశారు

మంచినీటి సరఫరా, ఇరిగేషన్ సౌకర్యాలు గృహనిర్మాణానికి స్థలాలు, రోడ్డురవాణా సౌకర్యాలు, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి, ఇత్యాదులు ప్రజల ముఖ్యావసరాలని, పర్యటనను పురస్కరించుకొని శ్రీ సంజీవయ్య అన్నారు జిల్లాలో మంచినీటి సౌకర్యాలను కలుగజేసే విషయమై సమగ్ర పథకాలను అమలు జరపటానికిగాను జిల్లా అధికారులను సమావేశ పరచాలని తాను జిల్లాకలెక్టర్ కు సూచించినట్టు ఆయన వెల్లడించారు.

జిల్లా ఇరిగేషన్ కమిటీ పరిశీలార్థం మరమ్మతులు జరగవలసి ఇరిగేషన్ పనుల జాబితా కలెక్టర్ కు పంపబడినదని శ్రీ సంజీవయ్య వెల్లడించారు నడిచిపడగొండు సంవత్సరాల నుంచి నేద్యం చేసుకొంటున్న హరిజన కౌలుదార్లను భూస్వాములు పీడిస్తున్నట్టు తన పాదయాత్రా సమయంలో తెలిసినదనీ, ఇండ్ల స్థలాలు కావాలంటూ హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల వారు తమకు విజ్ఞప్తులు సమర్పించుకొన్నారనీ ఆయన వెల్లడించారు కొన్ని గ్రామాలకు కాలి దారులూ కూడా లేవనీ, జిల్లాలో చెరువులు పుష్కలంగా ఉన్నాయనీ ఆయన అన్నారు, చెరువులు పుష్కలంగా ఉన్నందున అధికారులోత్పత్తికి అవకాశం కలదని ఆయన అన్నారు అధికారులలో అవినీతి ప్రబలంగా ఉన్నదనీ, అవినీతిని అరికట్టడానికి కార్యరూపంలో చర్య అవసరమని ఆయన అన్నారు.

తలాఖ్ ప్రొడ్యూసర్లకు సన్మానం

హైదరాబాద్, అక్టోబరు 30

'తలాఖ్' చిత్రం ప్రొడ్యూసర్లయిన పండిత ముఖ్ రామ్ శర్మ, మహేశ్ కౌల్ గారల గౌరవార్థం సికింద్రాబాద్ పకాశ్ పిక్చర్స్ యజమానులు మనోహరమైన విందు చేశారు. ఈ చిత్రాన్ని పాలెస్, కిమల్, అజంతా థియేటర్, లో విడుదల చేయబడినది.

ప్రదర్శకులు, డిస్ట్రిబ్యూటర్లు, ఫిల్ము ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు పొందిన వారు పలువురు విందులో పాల్గొన్నారు, అటు పశ్చిమల శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు గూడా సభనలంకరించారు. శ్రీయుతులు శ్రీ నంద కిషోర్, బి. ఎల్. ఎన్. రెడ్డి గారలు ప్రముఖ అతిథులకు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి మలయా పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నవంబర్ 6 వ తేదీ నుంచి 8 వ తేదీవరకు మలయాలో అధికార పర్యటన జరుపుతారు.

మహారాజ యాంగ్ డి పెర్టువాన్ అగాంగ్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి మలయా సందర్శిస్తున్నారని నేడిక్కడ ప్రభుత్వ ప్రకటన వెలువడినది.

బర్మా విదేశాంగ విధానం

మార్పు ఉండదని జనరల్ నేవిన్ ప్రకటన

రంగూన్, అక్టోబర్ 31

బర్మా నూతన పరిస్థితుల తటస్థ విధానాన్ని పాటిస్తుందనీ, అన్ని దేశాలతోనూ స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తుందని ప్రధాని జనరల్ నేవిన్ నేడిక్కడ పార్లమెంటులో ప్రకటించారు వెనుకటి ప్రభుత్వం అవలంబించిన తటస్థ విధానాన్ని తాముగూడా అనుసరిస్తామని ప్రభుత్వ అధికారుల మధ్య జనరల్ నేవిన్ ప్రకటించారు. మజి ప్రధాని శ్రీ యు నుతో సహా మిగతా సభ్యులు ఆయన ప్రసంగాని శ్రద్ధగా విన్నారు

రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యానికి అనుగుణంగా మార్చటానికి కార్యక్రమాలు రూపొందించటమే తమ ప్రధాన కర్తవ్యమని జనరల్ నేవిన్ హామీ ఇచ్చారు.

పరిపాలనా వ్యవస్థలో లోపాల వల్ల దేశంలో నేరాలు పెరిగి పోయాయనీ, శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పటం మలభమైన కార్యం కాదనీ ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణధనాలకు రక్షణలేదనీ, పల్లెప్రజలు భీతావహులై ఉన్నారనీ, ప్రభుత్వ యంత్రాంగం నుంచి గ్రామాధికారి వరకు సక్రమంగా పని చేయటం లేదని ఆయన అన్నారు.

వరద నివారణకు చర్యలు

కమిటీని నియమించాలని ప్రభుత్వానికి సహకార మంత్రి సూచన

వాల్తేర్, అక్టోబర్ 31

రాష్ట్ర సహకార మంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్, విశాఖ పట్టణం జిల్లాలోని అనకాపల్లి, యెలమంచిలి తాలూకాలలో వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలను పర్యటించారు అతి తరచుగా సంభవిస్తున్న వరదను అరికట్టడానికి శాశ్వత చర్యలు గైకొనవలసి వస్తుంది ఇరిగేషన్ సౌకర్యాలు పెల్లుబికగలవని ఆయన విలేఖరుల గోష్ఠిలో అన్నారు. వరదబాధిత ప్రజలకు సత్వర సహాయాన్ని అందజేయటానికి కలెక్టర్ గైకొన్న చర్యలు తృప్తికరంగా ఉన్నాయని ఆయనఅన్నారు. గ్రామాల స్థాయినా తాలూకాల స్థాయినా సహాయసంఘాలు నెలకొల్పబడాలని ఆయన సూచించారు.

వరదల శాశ్వత నివారణకు సూచనలు చేయటానికిగాను ఒకకమిటిని నియమించ వలసిందిగా తాను ప్రభుత్వానికి సిఫార్సు చేయగలనని ఆయన ప్రకటించారు.

తెలుగు లిపి సంస్కరణకు కమిటీ ఏర్పాటు

అధ్యక్షుడుగా శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ నియామకం

హైదరాబాద్, అక్టోబరు 31

తెలుగు లిపిని అక్షరాలను, సంస్కరించటానికి అనువైన మార్గాలను సూచించేటందుకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చరిత్ర శాసన లిపి ఉపన్యాసకులైన శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి ఆధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

ఈ సంఘంలో 5 గురు సభ్యులు, ఒక కార్యదర్శి ఉంటారు.

ముద్రణను, లినో ప్రింటింగ్‌ను, టైప్ రైటింగ్‌ను సమర్థవంతంగాను, చురుకుగాను, చవుకగాను జరుపటానికి ప్రస్తుతం అమలులో ఉన్న తెలుగు లిపిని అక్షరాలను సంస్కరించవలసిన అవసరం ఉన్నదా అన్న విషయాన్ని ఆలోచించి, అవసరం ఉన్నపక్షంలో ఆ అక్షరాల యొక్క, లిపి యొక్క సొంపును యథాతథంగా ఉంచి ఆ సంస్కరణను యెలా సాధించాలి అన్న విషయాన్ని సంస్కరింపబడిన తెలుగు లిపి అక్షరములు ప్రజల యొక్క ప్రభుత్వం యొక్క ఆమోదాన్ని పొందినట్లయితే వాటిని ప్రవేశపెట్టడానికి యే విధమైన కార్యక్రమాన్ని అమలు పరచాలి అన్న విషయాలే వీలున్నంత స్వల్పకాలంలో ఆ కొత్త తెలుగు లిపిని, అక్షరాలను సమర్థవంతంగా ప్రచారంలోకి తీసుకురావటానికి యే విధమైన చర్యలు అవసరమౌతాయి అన్న విషయాన్ని విచారించటం పై సంఘం యొక్క విధులుగా పేర్కొనబడినాయి

ఈ సంఘం నియమించబడినప్పటినుంచి 6 నెలలలోగా తన పని ముగించవలసి ఉంటుందని కూడా యీ సందర్భంలో తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 31

రాష్ట్ర గవర్నర్ల రెండురోజుల సమావేశం నేడిక్కడ ముగిసింది. నేటి సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ అంతర్జాతీయ పరిస్థితిపై ప్రసంగించారని (శ్రీ నెహ్రూ) ప్రసంగం తరువాత దేశంలో శాంతి భద్రతలను గూర్చి చర్చ జరిగినదని రాష్ట్రపతి భవన్నుంచి వెలువడిన ఒక ప్రకటనలో పేర్కొనబడినది.

చిన్ తెండరు నోటీసు

8 వ సారి పిలుపు

ఖమ్మంలో కలెక్టరు కార్యాలయ భవనముల నిర్మాణము కొరకు తెండర్లు స్వీకరించు తుది గడువు 15-11-59 తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు పొడిగించబడింది మిగిలిన షరతులన్నీ రెండవ దఫా చేసిన తెండర్లు ప్రకటనలో పేర్కొనబడినట్టివే.

కం పి. చంపక్ రావ్

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు. డి,
వరంగల్లు సర్కిల్

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా
మా అభినందనలు!

వెండి, బంగారు వస్తువులు, ఆభరణాలనుకొన దలచిన వారికి
అతి నమ్మకమైన షో రూమ్

ఎల్. బజ్‌రంగ్ ప్రసాద్ అండ్ కో

గుల్జార్ హౌస్, హైదరాబాద్

ఫోన్ : 197

(Jamsheed)

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా అందరకూ
మా శుభాకాంక్షలు

దీపావళికై భారత దర్బార్, ఇరానీరోజ్, సాగర్ నవరత్న,
మెట్రో దర్బార్, దీపావళి పూజ సుస్వేరీ అగర్ బత్తీలను వాడండి

మెట్రో అగర్‌బత్తి కంపెనీ

నిజాంషాహీరోడ్, హైదరాబాద్

(Jamsheed)